



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 20, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




మూసీ ప్రక్షాళనకు

## వేగంగా అడుగులు

**నదీపరీవాహక అభివృద్ధిపై సీఎం సమీక్ష**

**వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని ఆదేశించిన రేవంత్‌రెడ్డి**

**మొదటగా క్లీనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచన**

హైదరాబాద్, వార్తమిర్రర్ : మూసీనది ప్రక్షాళన, అభివృద్ధి ప్రాజెక్టుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సోమవారం నానక్‌రాంగూడలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రాజెక్టుపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూసీ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెచ్ఎండీఏ కమిషనర్ దానకిశోర్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు నగరంలోని 55 కిలోమీటర్ల మార్గంలో ఉన్న మూసీనదీ పరీవాహక ప్రాంతాలు సరిహద్దులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ప్రక్షాళనకు చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించారు. మూసీ ప్రక్షాళనలో

(మిగతా 2వ పేజీలో)

గ్రూప్-1 నోటిఫికేషన్..



# 563 ఖాళీల భర్తీ

## 2022 ఏప్రిల్ 26న జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు

**ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయం తీసుకున్నామన్న టీఎస్‌పీఎస్సీ**

**తాజా నోటిఫికేషన్ మేరకు ఈ ఏడాది మే లేదా జూన్‌లో మళ్లీ ప్రిలిమ్స్**

**ఫీజు మాత్రం చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడి**

**మహిళలకు హారిజాంటల్ పద్ధతిలో రిజర్వేషన్ల అమలు**

**ఈనెల 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

హైదరాబాద్, వార్తమిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) సోమవారం సాయంత్రం కొత్తగా నోటిఫికేషన్ జారీ చేసింది. 503 గ్రూప్-1 ఉద్యోగ నియామకాల కోసం 2022 ఏప్రిల్ 26న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తాజా నోటిఫికేషన్ మేరకు 18 శాఖల్లో 563 పోస్టు లకు సంబంధించిన ప్రిలిమ్స్ రాత పరీక్ష కోసం ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కమి షన్ వెల్లడించింది. మార్చి 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. వాటిల్లో పొరపాట్లు సవరించుకునేందుకు

(మిగతా 2వ పేజీలో)



## ఖర్చులు వెల్లడిస్తాం

**గత ప్రభుత్వం 3 వేల బస్సులు నడిపితే.. మా ప్రభుత్వం 6 వేల బస్సులు నడుపుతోంది**

**మేడారం వనదేవతల దర్శనం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క వెల్లడి**

ఏటూరునాగారం/ఎస్ఎస్ తాడ్వాయి, వార్తమిర్రర్: మేడారం జాతరకు చేసిన ఖర్చుల వివరాలను వెల్లడిస్తామని రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్త్రీ,శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క చెప్పారు. ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం వనదేవతలను సోమవారం దర్శించుకున్న అనంతరం మంత్రులు విలేకరులతో మాట్లాడారు. జాతరకు డబ్బు లేదనకుండా ఖర్చు చేసి ఏర్పాట్లు చేశామన్నారు. గత ప్రభుత్వం జాతరకు మూడు వేల బస్సులను నడిపితే.. ఈ ప్రభుత్వం ఆరువేల బస్సులు నడుపుతోందన్నారు. ఇప్పటివరకు వనదేవతలను 17 లక్షల మంది మహిళలు దర్శించుకున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ రానంతమంది ఈసారి జాతరకు వచ్చిపోతున్నారని, వారికి ఎక్కడా ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించామన్నారు. క్రమశిక్షణ, స్వీయ రక్షణతో జాతరకు వచ్చివెళ్లాలని, వాహనాలను ఓవర్‌టేక్ చేసి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు.



2

## 22న ఢిల్లీకి కేసీఆర్?

**బీజేపీతో పొత్తు వార్తల నేపథ్యంలో దేశ రాజధాని పర్యటనపై ఆసక్తి**

**లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో బీఆర్ఎస్ అధినేత బిజీబిజీ**

**విపక్షాల అభ్యర్థులు ఖరారైన తర్వాతే పార్టీ జాబితా విడుదల చేయాలని నిర్ణయం**



2

**లోక్‌సభ ఎన్నికలు.. కాంగ్రెస్‌కు**

## అఖిలేష్ యాదవ్ ఆఫర్

# మాది రైతు ప్రభుత్వం

ప్రకృతి సాగు, తృణధాన్యాలకు మరింత ప్రోత్సాహం: మోదీ

తృణధాన్యాలపై భారీగా పెట్టుబడులకు ఇదే సమయం

ప్రకృతి వ్యవసాయంతో మన నదులను కాపాడుకోవాలి



లక్నో/సంభాల్/న్యూఢిల్లీ, వార్తమిర్రర్: భారతీయ ఆహార ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా డైనింగ్ టేబుళ్లపై ఉండాలన్నదే మనందరి ఉమ్మడి లక్ష్యమని, ఆ దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని నూతన మార్గంలోకి తీసుకెళ్లడానికి మన ప్రభుత్వం రైతన్నలకు తోడ్పాటునందిస్తోందని చెప్పారు. వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ప్రకృతి వ్యవసాయం, తృణధాన్యాల సాగును ప్రోత్సాహిస్తున్నట్లు చెప్పారు. సూపర్ ఫుడ్ అయిన తృణధాన్యాలపై పెట్టుబడులకు ఇదే సరైన సమయమని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లో రూ.10 లక్షల కోట్లకుపైగా విలువైన 14,000 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. మరికొన్నింటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌లో గంగా నది పరివాహక ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. దీనివల్ల రైతులు లబ్ధి పొందడంతోపాటు నది సైతం కాలుష్యం నుంచి బయటపడుతుందని పేర్కొన్నారు. మన నదుల పవిత్రను కాపాడుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. ఆహార శుద్ధి రంగంలో లోపాలు అరికట్టాలని సంబంధిత పరిశ్రమ వర్గాలకు సూచించారు. స్వచ్ఛమైన ఉత్పత్తులు అందించాలని కోరారు. 'జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్' అనే విధానంతో పనిచేయాలన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి

## దేవరకొండలో డాక్టర్స్ ప్రీమియర్స్ లీగ్ క్రికెట్ పోటీలు.. ఉత్సాహంగా పాల్గొన్న డాక్టర్లు






దేవరకొండ ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ :క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించిన డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఐఎంఏ దేవరకొండ డాక్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం డాక్టర్లు నిర్వహించే క్రికెట్ పోటీలను దేవరకొండ నియోజకవర్గం లో సీజన్ 6 పేరిట నిర్వహించారు.ఈ క్రికెట్ పోటీలలో దేవరకొండ, నల్లగొండ,కోదాడ,సూర్యాపేట, మిర్యాలగూడ ప్రాంతాలకు చెందిన డాక్టర్లు పాల్గొన్నారు. క్రికెట్ పోటీలలో ఆయా ప్రాంతాల కు చెందిన డాక్టర్లు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ క్రికెట్ పోటీలలో మొత్తంగా పాల్గొన్న ఐదు జట్లు పాల్గొని హోరాహోరి మ్యాచులను తలపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఫైనల్లో నల్లగొండ దేవరకొండ జట్లు మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఈ మ్యాచ్లో నల్లగొండ ఛాంపియన్స్ జట్టు విజయం సాధించగా, రన్నర్ గా దేవరకొండ సూపర్ కింగ్స్ జట్టు నిలిచింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ విజయం సాధించిన నల్లగొండ చాంపియన్స్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. రన్నర్ గా నిలిచిన దేవరకొండ సూపర్ కింగ్స్ కు రన్నర్ ట్రోఫీని కూడా అందజేశారు. ఈ క్రికెట్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన పలువురు డాక్టర్లకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ వృత్తి చాలా విలువైందని డాక్టర్లు దైవంగా కొలుస్తారని ఆయన అన్నారు. ప్రతిరోజు గురుకుల పరుగుల జీవితంలో నిత్యం ప్రజల ఆరోగ్య, హాస్పిటల్ లో చికిత్స అనునిత్యం బిజీగా గడిపే డాక్టర్ లు ఇలా ఒక తాటిపై నిలబడి వారికి కూడా మానసిక ప్రశాంతత లభించాలని ఉద్దేశంతో ఇలాంటి చక్కని క్రీడలను ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని వారు అన్నారు. డాక్టర్లు ఈ క్రీడలను ప్రోత్సహించేందుకు వారి జీవితంలో ఒకరోజున ఈ క్రీడల కేటాయించడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. ఈ డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్న ప్రతి ఒక్క డాక్టర్లు చక్కని ప్రతిభ కనబరిచారని డాక్టర్ లోనే కాకుండా వారి నైపుణ్యతను చాటడం చాలా సంతోషకరమైన విషయం అని వారు తెలిపారు. క్రీడలు నిత్యం నడిపే గురుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని వారు తెలిపారు. అనంతరం ఈ డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ నిర్వహించిన నిర్వాహకులను సహకరించిన బృందానికి పాల్గొన్న ఆయా జట్ల డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్, డాక్టర్ వేణుధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, దేవరకొండ సిఐ నరసింహులు, సిరాజ్ ఖాన్, సిఐ సురేష్ కుమార్, డాక్టర్ లు కృష్ణ, వెంకట్ రెడ్డి, మంగ్త నాయక్, మోతిలాల్, బాబురామ్, విజయ్ కుమార్, రేణు గోపాల్, నల్లగొండ ఛాంపియన్ కెప్టెన్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు, మూర్తి, సుహాస్,వెంకటరెడ్డి,రాఘవేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,కిరణ్ కుమార్, వినయ్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# మానవ హక్కులు పాలకుల బిక్ష కాదు

## వీఏసిసి చైర్మన్ రాజలింగు మోతె



మందమర్రి ఫిబ్రవరి 19: వార్త మిర్రర్ ప్రతినిధి : మానవ హక్కులు పాలకుల బిక్ష కాదని విజిలెన్స్,యాంటీ కరప్షన్ కౌన్సిల్ (వీఏసిసి) చైర్మన్, అడ్వకేట్, డాక్టర్ రాజలింగు మోతె అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని వీఏసిసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వేల్పుల వెంకటస్వామిని నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,మానవ హక్కులు ప్రతి వ్యక్తికి పుట్టుకతో వచ్చే హక్కులనీ, ప్రతి సామాన్యుడికి ఈ హక్కులు అత్యవసరమైనవి అని తెలిపారు. దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు సర్వసాధారణ మయ్యాయని, ప్రజా ప్రతినిధులు తమ ఊకదంపుడు ఉపన్యాసాలలో చెబుతున్నట్టుగా చట్టం ముందు అందరూ సమానులే అంటున్నట్లు, వారి పాలనలో మాత్రం ఆచరణలో కనిపించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు చెబుతున్నది ఒకటని ఆచరిస్తున్నది ఇంకొకటిగా ఉందన్నారు. దేశంలో మహిళలు, బాలికల పట్ల హత్యలు, జాతి వివక్ష దాడులు నేటికి సమాజంలో కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వాలు మాత్రం మానవ హక్కుల ఉల్లంఘన పట్ల చిత్త శుద్ధితో ముందడుగు వేసినట్లు కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కలవల సతీష్ కుమార్, చిరంజీవి లు పాల్గొన్నారు.




# 6 వేల కోట్లతో రెన్యూసిస్ ప్లాంట్

## రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం

## పీవీ మాడ్యుల్, పీవీ సెల్ తయారీ యూనిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టడానికి మరో మరో సంస్థ ముందుకొచ్చింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూసిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం అధికారిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. రాష్ట్ర మంతి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, కంపెనీ ఉన్నతాధికారులు ఒప్పంద పత్రాన్ని మార్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఈ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు ఆకట్టుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సమగ్ర ఇంధన పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్రలో రెన్యూసిస్‌కు ప్లాంట్లు ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో అతిపెద్ద తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. ఈ యూనిట్‌తో హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీ హబ్‌గా మారుతున్నదనే విశ్వసాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ ప్లాంట్‌తో వచ్చే ఐదేండ్లు కాలంలో 11వేల మందికి ఉపాధి లభించనున్నది. ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు బెంగళూరులో మూడు ఉత్పత్తి కేంద్రాలున్నాయి.

### అపోలో మైక్రోసిస్టమ్‌కు భూమి పూజ..

హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ పారులో అపోలో మైక్రోసిస్టమ్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వెపన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అపోలో మైక్రోసిస్టమ్ యూనిట్ ఏర్పాటుతో వచ్చే మూడేండ్లకాలంలో 400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. తెలంగాణలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఎన్నో పరిశ్రమలు వచ్చాయన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, శాఫ్రాన్, జీఈ ఏవియేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని, ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు ఉత్తమ అవార్డులను అందుకుందని వివరించారు.



# నూతన కమిషనర్ ను సత్కరించిన కార్పొరేటర్లు

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మున్సిపల్ కార్పొరేటర్లు సిద్ధాల లార్డ్స్ బీరప్ప ,ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, నాయకులు ఉయ్యాల నవీన్ గౌడ్, , లార్డ్స్ శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు.



# నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

## బిజెపి నేత కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : ఛత్రపతి శివాజీ 395 వ జయంతి ని పురస్కరించుకుని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం లోని బాలాపూర్ ఆర్ సి ఐ రోడ్ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ జయంతీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో శివాజీ పుట్టాక పోతే హిం దూత్వ మే ఉండేది కాదన్నారు. తల్లి స్ఫూర్తి తోనే శివాజీ లో దేశభక్తి , పోరాట పటిమ ను వంట పట్టించుకుని పిన్న వయసులో ఎన్నో యుద్ధాలలో విజయం సాధించారన్నారు. నేటి యువత శివాజిని స్ఫూర్తి తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమములో రాజు, రాదేశ్యం, రాజు జాదవ్, ఉత్తమ్ . విశాల్, , కృష్ణ , శ్రీఖర్ , సీతారామ్, శేఖర్ , పెద్దఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనకు వేగంగా అడుగులు

భాగంగా తొలగించాల్సిన నిర్మాణాలపైన కూడా ఈ సందర్భంగా చర్చించినట్టు తెలిసింది. అనంతరం సీఎం మాట్లాడుతూ వీలైనంత త్వరగా మూసీ అభి.వృద్ధి ప్రాజెక్టు ప్రారంభించేందుకు కసరత్తు చేపట్టా లని అధికారులకు చెప్పారు. మొదట క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. మూసీ అభివృద్ధికి ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటా యించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రస్తుతం ఆ పనులపై దృష్టి సారించింది. మూసీ నదిని మూడు ప్రధాన విభాగాలుగా విభజించి పనులు చేపట్టేందుకు అధికారులు ఇప్పటికే కార్యాచరణ చేపట్టారు. హైదరాబాద్ మహానగరానికి పడమటి నుంచి తూర్పు వరకు మెలికలు తిరుగుతూ వడ్డాణం అలంకరించినట్టుండే మూసీనది నిజాం కాలంలో పరవళ్లు తొక్కింది. నగరంలో 55 కిలోమీటర్ల పొడవుతో విస్తరించి ఉన్న మూసీనదికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు గతంలోనే మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినా పెద్దగా పురోగతి లేదు. ప్రసుత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంతో మళ్లీ ఆశలు చిగురించాయి. మూసీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తూర్పు-పడమర మధ్య మెట్రో మార్గం నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# గ్రూప్-1 నోటిఫికేషన్ 563 ఖాళీల భర్తీ

మార్చి 23వ తేదీనుంచి 27వ తేదీ సాయంత్రం 5 వరకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. ప్రిలిమినరీ పరీక్షను ఈ ఏడాది మే లేదా జూన్ నెలలో నిర్వహించనున్నట్లు కమిషన్ తెలిపింది. మెయిన్ పరీక్షలును ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో నిర్వహించనున్నట్లు వివరించింది. పరీక్షలకు వారం రోజుల ముందు నుంచి పరీక్ష సమయం కంటే 4 గంటల ముందు వరకు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.వివిధ కారణాలతో 2022లో విడుదల చేసిన గ్రూప్%--%1 నోటిఫికేషన్ రద్దు చేయగా... అప్పుడు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా మళ్లీ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, ఫీజు మాత్రం చెల్లించక్కర్లేదని టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ (ఆప్టికల్ మార్కింగ్) లేదా సీబీఆర్‌టీ (కంప్యూటర్ బేస్డ్) పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపింది. పోస్టుల వారీగా అర్హతలు, పరీక్షల నిర్వహణ, మార్కులు, సిలబస్ తదితర పూర్తిస్థాయి వివరాలతో కూడిన నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

### పెరిగిన పోస్టుల సంఖ్య

మహిళలకు హారిజాంటల్ (సమాంతర) పద్ధతి (ప్రత్యేకంగా ఎలాంటి రోస్టర్ పాయింట్ మార్కింగ్ లేకుండా)లో రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ఈ నేపథ్యంలో మహిళలకు కేటగిరీల వారీగా పోస్టులను ప్రత్యేకంగా రిజర్వ్ చేయలేదు. కానీ మొత్తంగా 33 1/3 (33.3) శాతం ఉద్యోగాలను మాత్రం కేటాయించనుంది. ఈ క్రమంలో మల్టీజోన్ల వారీగా పోస్టులు, అదేవిధంగా జనరల్ కేటగిరీతో పాటు కమ్యూనిటీ రిజర్వేషన్ల వారీగా ఉన్న పోస్టులను కమిషన్ వెల్లడించింది. తాజా నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్య 60 పెరగడం గమనార్హం.

### పరిస్థితులపై చర్చించి రద్దు నిర్ణయం

గ్రూప్-1 ఉద్యోగ నియామకాల విషయంలో నెలకొన్న పరిస్థితులపై టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూలంకషంగా చర్చించామని, 2022 ఏప్రిల్ 26న జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి ఇ.నవీన్ నికొలస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.



# 22న ఢిల్లీకి కేసీఆర్?

## బీజేపీతో పొత్తు వార్తల నేపథ్యంలో దేశ రాజధాని పర్యటనపై ఆసక్తి

## లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో బీఆర్ఎస్ అధినేత బిజీబిజీ

## విపక్షాల అభ్యర్థులు ఖరారైన తర్వాతే పార్టీ జాబితా విడుదల చేయాలని నిర్ణయం

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈ నెల 22న ఢిల్లీ పర్యటనకు వెళ్లే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న కేసీఆర్ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూలుపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితులు, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కుదుర్చుకుంటుందనే వార్తల నేపథ్యంలో కేసీఆర్ టూర్‌కు ప్రాధాన్యత ఏర్పడింది.

### పొత్తు లేదని ఇరు పార్టీలూ చెబుతున్నా..

లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుకు అవకాశం లేదని అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ పార్టీల నేతలు తెగేసి చెప్తున్నా.. ఆ వాదనలు, వార్తలు వస్తూనే ఉన్నాయి. కాగా కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో పార్టీ ఎంపీలతో పాటు కొందరు కీలక నేతలు కూడా ఉంటారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ ఎన్నికల తరహాలో కాకుండా లోక్‌సభ షెడ్యూలు విడుదల తర్వాతే పార్టీ అభ్యర్థులను ఖరారు చేసే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని విపక్ష పార్టీల అభ్యర్థులు ఖరారైన తర్వాతే బీఆర్ఎస్ అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు.

### త్వరలో కీలక నేతలతో భేటీ..

విదేశీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు బుధవారం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు మరో వారం పది రోజుల్లో వెలువడుతుందనే ఊహాగానాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతను మరింత వేగవంతం చేసే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్లమెంటు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీఆర్ఎస్ పార్టీ సమీక్ష, సన్నద్ధత సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాల్లో వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఎన్నికలకు సంబంధించి తదుపరి కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారు. ఈ మేరకు త్వరలో తెలంగాణ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతారు.

## శ్రీ భగీరథ జన కళ్యాణ్ రథయాత్ర ముగింపు సభ ను విజయవంతం చేద్దాం

### సాగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి మన దేశంలో సగర జాతి ఐక్యత కోసం గత కొన్ని నెలల క్రితం చేపట్టి ప్రారంభించిన 'శ్రీ భగీరథ జన కళ్యాణ్ రథయాత్ర' ముగింపు సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈనెల 29వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. శ్రీ సగర భగీరథుని వారసులమైన సగరులము వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలవబడే మన జాతి మొత్తాన్ని ఏకతాటి మీదికి తెచ్చే ఒక ప్రయత్నంలో భాగంగానే ఈ రథయాత్ర కొనసాగింది. రథయాత్ర ముగింపు సందర్భంగా దేశ రాజధాని అయిన ఢిల్లీలోని శ్రీ రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మనమందరం తరలి వెళ్లి బహిరంగ సభను విజయవంతం చేద్దాం. తెలంగాణ రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



## ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభింన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలు క్యాంప్ ఆఫీస్ కి వచ్చి తమ సమస్యలను తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో ఎంపికైన - అంబోజు అనిల్ కుమార్

### థాయిలాండ్ బయలుదేరిన - అనిల్ కుమార్



యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి 19 (వార్త మిర్రర్):

థాయిలాండ్ దేశంలో ఈనెల 22 నుంచి 25 వరకు జరిగే 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్( ఏఎంఏ) ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు అంబోజు అనిల్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పాల్గొనడం జరుగుతున్నది.గత సంవత్సరం సౌత్ కొరియాలో జరిగిన పోటీలలో బంగారు పతక విజేతగా నిలవడం జరిగింది. ఈసారి మరిన్ని పతకాలు సాధించాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆకాంక్షించడం జరిగింది.



## శ్రీరామలింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవల సందర్భంగా

### రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 19( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపుర్ మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరామలింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు సర్వేల్ ఓపెన్ టు ఆల్ గేమ్స్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, సర్వేల్ ఎంపిటిసి ఈసం యాదయ్య, నారాయణపుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ , నారాయణపుర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బోయ నరసింహా, నారాయణపుర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గాదరి శంకరయ్య, శ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ దేవాలయం చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ గారు, 8వ మాజీ వార్డ్ నెంబర్ చిలకరాజు రాజు, వెల్లంకి సాయి, కొండల లింగస్వామి, అజాస్, వడ్డేపల్లి రాజు, నందగిరి జగత్, సర్వేల్ , సర్వేల్ గ్రామపంచాయతీ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కరోబర్ ఈశ్వర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో దుంపల రాజారెడ్డి స్మారకార్థం శివాజీ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహాన్ని దుంపల అక్షయ్ రెడ్డి, లలితఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గన్నె రాజా రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ నాయకులు గోపి రాజారెడ్డి, ఎంపీటీసీ రాజనాల మధు కుమార్, నాయకులు సత్యం, ఆనందం, శివాజీ యువసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## సంస్థాన్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే మనిషిని మహోన్నత వ్యక్తిగా మార్చేది చదువు. డిఇఓ తేజస్విని

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేషధారణతో పాఠశాలలో క్లాసులు నిర్వహించి ఉపాధ్యాయులను అనుసరించి మాట్లాడారు. సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా .డీఈవో ఎం తేజస్విని. ఎంఈఓ ఆల్వియా. హెచ్ఎం సాత్విక. మాట్లాడుతూ సెల్ఫ్ గవర్నమెంట్ డే ని విద్యార్థులు. ఉపాధ్యాయులుగా. కలెక్టర్లుగా. ఉన్నత అధికారులుగా. ఎలాంటి పాత్రలు వేశారో జీవితంలో ఉన్నత చదువులు చదివి. మీరు ఇప్పటి పాత్రలు నిజజీవితంలో సాధించాలని తెలిపారు. మనిషి ఎదుగుదలకు నిర్దేశించేది చదువు.. మనిషిని మహోన్నత వ్యక్తిగా మార్చేది కూడా చదివేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.డి సంధ్యారాణి. జీ.వి స్వరూప. కె పద్మ. యు సురేందర్ రెడ్డి. పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు



## శ్రీ గంగా మాత దేవి దేవత గంగా సహిత పరమేశ్వర కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19సోమవారం రోజున మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో రాయికల్ చెర్ల కొండాపూర్ పెద్ద చెరువు కట్ట పైన గల శ్రీ గంగా మాత దేవాలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా జాతర పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అలాగే బిజెపి నేత భోగ శ్రావణి, మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవుని నారాయణ, భూమయ్య, రవీందర్, ధర్మపురి, రాములు, రమేష్, రాజేష్ ఐదు వాడల పెద్ద మనుషులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం రోజున రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద శివాజీ సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ గోనె కాపు సంఘ కోశాధికారి కడపటి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సంఘ సభ్యులు జలపతి రెడ్డి, భూమారెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, ఎద్దండి రాజు రెడ్డి, రంజిత్, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తీదేడులో అండర్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 19చింతపల్లి మండలం,తీదేడు(వెంకటంపేట)గ్రామంలో అండర్ డ్రైనేజి పనులను ప్రారంభించి, శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్. ఎమ్మెల్యే గెలిచిన తరువాత గ్రామంలో సి సి రోడ్లు,అండర్ డ్రైనేజి ను మంజూరు చేసారు.ఆ పనులను కూడా 15 రోజుల క్రిందట ప్రరంభించడం జరిగింది. సోమవారం గ్రామంలో అండర్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎం పి పి కొండూరు భవాని పవన్ కుమార్,ఎం పి డి ఓ సుజాత,తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఏ ఈ జీవన్ సింగ్,ప్రత్యేక ఆఫీసర్ గోవింద్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్,మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,డి సి సి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి,అంగిరేకుల గోవర్ధన్,గుండ్లపల్లి నర్సింహ్మా రెడ్డి,అశోక్, బుడిగ మల్లేష్,దాసరి మారయ్య,శివర్ల శంకర్ యాదవ్,కొరివి యాదగిరి,గునమోని శ్రీనివాస్ ముదిరాజ్,ఇడమోని శ్రీనివాస్ యాదవ్, చికిలం శ్రీను,గునమోని వెంకటేష్,ఐతమోని వెంకటయ్య,మల్లిగారి యాదయ్య,సందే బిక్షం,వెంకటయ్య,బలగొని శ్రీనివాస్,నర్సింహ్మా,దాసరి మల్లేష్,ఉడుత లింగయ్య,శివర్ల అంజయ్య,పల్లా వెంకటయ్య,దాసరి రాజు యాదవ్,దాసరి యాదయ్య,మెరిక లచ్చయ్య ,బెక్కం శ్రీను,కాయితి వెంకట్ రెడ్డి,రాశిక వెంకటేష్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ పట్టణంలో సర్వే నెంబరు 356 వక్ఫ్ బోర్డ్ భూమిని కబ్జాకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

### ఎం ఏ ఇక్బాల్ యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19 యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ఏ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో పట్టణంలోని వక్ఫ్ భూమిని కబ్జా ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రాంతంలో ఎంతో విలువైన వక్ఫ్ భూములు కబ్జాలకు గురవుతున్నాయని దీని అరికట్టవలసిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నిరెత్తినట్లు ఉంటున్నారని కంచే చేను మేసిన చందంగా కొంతమంది అధికారులు కబ్జాదారులకు వంత పాడుతున్నారని అన్నారు పట్టణంలో కోట్లాది రూపాయలు విలువైన భూములు కొంతమంది రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని గతంలో ఈ విషయమై స్థానిక ఆర్డీఓ జగన్నాథ రావు గారికి కలిసి విషయం వివరించి చర్యలు తీసుకోమని కోరినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పైగా కబ్జాదారులు అర్ధరాత్రి వేళ వక్ఫ్ బోర్డు భూమిలో ఖడీలు ఏర్పాటు చేశారని భూములను కాపాడవలసిన తహసిల్దార్, ఆర్డీవోలు ఎలాంటి విధి నిర్వహణలో ఉన్నారో దీనివల్ల అర్థమవుతుందని అన్నారు జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా వెంటనే స్పందించి 356 సర్వే గల వక్ఫోడు భూమిని సర్వే చేసి హద్దురాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని యెడల చౌటుప్పల్ పట్టణంలోని మైనార్టీల అందరిని ఏకం చేసి ఆర్డిఓ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఇట్టి భూముల పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం చౌటుప్పల్ వక్ఫ్ బోర్డ్ భూముల పరిరక్షణ వేదిక కన్వినింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ పాషా, మొహమ్మద్ గౌస్, ఎస్ కే లతీఫ్, పట్టణ కౌన్సిలర్ బాబా షరీఫ్, టిడిపి నాయకులు హన్ను భాయ్, టిఆర్ఎస్ నాయకులు ఎండి ఖలీల్, సిపిఎం పట్టణ కార్యదర్శి బండారు నరసింహులు, సిఐటియు నాయకులు ఎండి పాషా, సిపిఐ నాయకులు అబ్దుల్ రెహమాన్, ఎస్కే మున్నా, మొహమ్మద్ హమీద్, హమీద్ ఎండి, గోరే భాయ్, మహమ్మద్ కైఫ్ మొహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీగా మహమ్మద్ రఫీ బాబా, షరీఫ్ హన్ను భాయ్, ఎండి ఖలీల్, ఎండి రహమాన్, ఎండి ఇబ్రహీం, ఎండి హమీద్, ఎండి యూసుఫ్, ఎండి ఉస్మాన్, ఎండి సోహెల్ లను వక్ భూముల పరిరక్షణ వేదిక కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు...

## బీసీల కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు- బోల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 19( వార్త మిర్రర్ ):రాష్ట్రంలో బీసీల కుల గణన పై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ.బడుగు బలహీన వర్గాల బలోపేతమే లక్ష్యంగా నేడు అసెంబ్లీలో బీసీల కులగణ అంశాన్ని ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సమాజం మొత్తం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న జాజుల శీనన్న కి ధన్యవాదములు. బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు – బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్




## తెలంగాణ ప్రగతి దేశానికి ఆదర్శం

### ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ అగ్రస్థానం : మంత్రి శ్రీధర్ బాబు

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 : తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల హార్డ్ వేర్ పార్కులో అపోలో మైక్రో సిస్టమ్స్ (డిఫెన్స్) భూమి పూజ, ప్యాబ్ సిటీలో రీన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంవోయూ కార్యక్రమంలో ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి కీలకం అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఐటీ ఎగుమతుల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజాన్ సహా ముఖ్య అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## వివిధ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19రాయికల్ మండల వీరాపూర్ గ్రామ బి అర్ ఎస్ నాయకులు కిషన్ రావు గారి బావ చొక్కా రావు అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.సారంగాపూర్ మండల రైతు బందు సమితి కన్వీనర్,కోనా పూర్ గ్రామానికి చెందిన కోల శ్రీనివాస్ తండ్రి,ఎంపీపీ కోల జమున మామ కోల లక్ష్మణ్, అనారోగ్యం తో మరణించగా వారి పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



## నూతన శివాలయంలో సాక్షి గణపతి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19చౌటుప్పల పట్టణ కేంద్రంలోనివలిగొండ రోడ్డులోనూతన శివాలయంలోసాక్షి గణపతి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంలోముఖ్య అతిథిగా గౌరవ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు. చైర్మన్ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సాక్షి గణపతి విగ్రహ దాత కానుగు నరసింహ పార్వతి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,శివస్వామి కుక్కల నరసింహ,గురు స్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, భీమగోని శ్రీరాములు, వీరమల్ల దాసు, నరసింహ,సురేందర్, సదానంద, వైన్స్ వెంకన్న, మధు,బూరుగు సాయి, దోర్నాల గజేంద్రర్, అఘోర రాజు, సాయి,శివ, నత్తి నర్సింలు, విగ్నేష్,భాను,అర్చకులు సంతోష్ కుమార్,శివ స్వాములు, పాల్గొన్నారు..



## శివాజీ యువజన మండలి అధ్వర్యంలో ఘనంగా శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున భారత వీరత్వానికి ప్రతీక, భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు...మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించి.. మరాఠా సామ్రాజ్యపు వెలుగుల్ని విస్తరింపచేసిన యోధుడు.. యువతరానికి ఎప్పటికీ పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య,సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య,శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మెన్ గుండెగానీ ఐలయ్య,డైరెక్టర్లు దిగోజు శ్రీనివాస చారి,యాస గోవర్ధన్ రెడ్డి, ఇంజమూరి నర్సింహ,ఎస్వీఎం స్కూల్ కరస్పాండెంట్ తౌర్ర విష్ణు,ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య అఖిల పక్ష నాయకులు గడ్డం దశరథ,మురారిశెట్టి మల్లేశం, జన్నాయికోడే యుగంధర్,రంగ సత్యనారయణ,గజరాజు కాశినాథ్,నాతి రాజు,రంగ శ్రీను,ఎండీ అజీమ్,కానుకుంట్ల యాదగిరి,ఎలగందుల సైదులు,తవిటి వెంకన్న,రాగటి సత్యనారయణ,రాగటి మత్స్యగిరి, ఎలగందుల విజయ్, మురారిశెట్టి సందీప్, పోలీస్ సిబ్బంది,యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.





## సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుక ప్రాంతం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సంప్రదాయ దుస్తువులు ధరించి ర్యాలీలో పాల్గొని అనంతరం సేవాలాల్ చిత్రపటం వద్ద సంప్రదాయ పూజ భోగ్ బండర్ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈ నెల 22 తేదీన మల్లాపూర్ దేవానాయకుల మఠ్రి వద్ద జరిగే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో బంజారాల పెద్దఎతున్న పాల్గొనాలని తెలిపారు.ఈ సారి సేవాలాల్ జయంతి కోసం మన నియోజకవర్గానికి 96వేళా రూపాయల నిధులు మంజూరు చేసారాని తెలిపారు.సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అన్నారు.బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని,గత ప్రభుత్వం బంజారాలు కోరిన సెలవును ప్రకటించలేదని,కానీ ఈ మన ప్రజల ప్రభుత్వం ఫిబ్రవరి 15 ను సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని అప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషమన్నారు.మన జిల్లాలో కూడా బంజారా భవనంతో పాటు సేవాలాల్ మందిరాన్ని నిర్మాణమ్ చేయడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారాలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ మరియు పదవతరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు సోమవారం రోజు ఆత్మకూరు(ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి సుమారు ఐదువేల రూపాయల విలువగల పుస్తకములను పాఠశాల ప్రార్థన సమయంలో బహూకరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయం మనో వికాసానికి దోహదం చేస్తుంది. కనుక ప్రతీరోజు విద్యార్థులు గ్రంథాలయం సందర్శించాలనీ...పుస్తకపఠనం చేయాలి అని కోరారు. అదే విధంగా రేపటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.అరవిందరాయుడు, లైబ్రరీ ఇన్ చార్జి యస్. అశోక్ రెడ్డి,ఎస్వీఎం స్కూల్ కరస్పాండెంట్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్,పిఏసిఎస్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యాస కిరణ్ రెడ్డి, యువజన నాయకులు తవిటి వెంకన్న, తొండల అనిల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నీడ్స్ ఎన్జీవో కానుగంటి శ్రీశైలం నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు

**అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెల్పిన మిత్రులులి**

**ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నల్ల చంద్రస్వామి మాదిగ, బిసి సంక్షేమ సంఘం**

**జిల్లా నాయకుడు కందారపు శ్రీశైలం మల్లన్న**

**కురుమ, రెడ్డి పరివార్ జిల్లా నాయకుడు ఎన్ రవిందర్ రెడ్డి"**

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత కానుగంటి శ్రీశైలం ఆదివారం రోజున హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచార్యులు, దైవజ్ఞ శర్మ, ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ మరియు వల్లూరి ఫౌండేషన్ శ్రీనివాసరాజు ల చేతుల మీదుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెల్పిన వారిలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నల్ల చంద్ర స్వామి, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు కందారపు శ్రీశైలం మల్లన్న కురుమ, రెడ్డి పరివార్ జిల్లా నాయకుడు నోముల రవిందర్ రెడ్డి,నీడ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కౌకుంట్ల మదుసుధన్ రెడ్డి, కొమిరెల్లి(పాల) నర్సిరెడ్డి, తదితర మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆత్మకూరు(ఎం)మండలంలోని మోత్కూర్ రాయిగిరి రోడ్డు నుండి వలిగొండ మండలంలోని తోర్రుర్ వలిగొండ రోడ్డు వరకు ఉన్న ఈ రోడ్డుకు మోక్షము ఎప్పుడో

**"ఈ రోడ్డును బాగుచేసే నాథుడే లేడా"**

**"గుంతల రోడ్డుతో గాయాల పాలవుతున్న వాహనదారులు"**

**"రోడ్డుపై అడుగడుగునా గుంతలు రోడ్డు వేయడానికి మోక్షం ఎప్పుడు**

**"రోడ్డు వల్ల ఇబ్బందులు పడుతున్న వాహన దారులు,ప్రయాణికులు"**

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని మోత్కూర్ రాయిగిరి రోడ్డు నుండి వలిగొండ మండలంలోని తోర్రుర్ వలిగొండ రోడ్డు వరకు(ఆరూర్ స్టేజీ)వయా తిమ్మాపురం, మునగాల తుర్కపల్లి, అప్పరెడ్డిపల్లి గ్రామాల మీదుగా ఉన్న రోడ్డు.ఈ రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది.దాదాపు 20 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు అప్పటి నుండి ఇప్పటివరకు ఈ రోడ్డు పరిస్థితి గురించి పట్టించుకున్న నాథుడే లేదు.రోడ్డు మొత్తం గుంతలు పడి ఈ దారిలో ప్రయాణం అంటేనే నరకాన్ని తలపించేలా ఉందని వాహన దారులు,స్థానికులు వాపోతున్నారు.ఈ రోడ్డుపై మోత్కూర్ నుండి వలిగొండ వెళ్ళడానికి దగ్గరి దారి, గుండాల మండలంలోని కొన్ని గ్రామాలు, మొటకొండుర్ మండలం లోని కొన్ని గ్రామాలు, ఆత్మకూరు మండలం లోని చాలా గ్రామాలు, మరియు వలిగొండ మండలం లోని కొన్ని గ్రామాలు, రామన్నపేట మండలం లోని కొన్ని గ్రామాలు, నల్లగొండ - జనగామల మధ్య దగ్గరి దారి అయిన ఈ రోడ్డు నుండి వివిధ మండలాల, వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు.వారిలో చాలా మంది ప్రయాణికులు గుంతల కారణంగా ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని వాహనాల యజమానులు అంటున్నారు.ఈ సమస్య రెండు నియోజకవర్గాలకు సంబంధించినది కాబట్టి ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించాలని,స్థానిక ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న నీడ్స్ యన్ జీ ఓ అధినేత కానుగంటి శ్రీశైలం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు ను, మహనీయుల అవార్డు ల ప్రధానోత్సవ మహోత్సవం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగం పల్లి హైద్రాబాద్ నందు శ్రీ ప్రగతి ఫౌండేషన్ సంస్థ మరియు జీ. సి యస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ (1897-2024) గారి 127 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ సమాజ సేవకులను సన్మాన సత్కార అవార్డుల పురస్కారం కొరకు ఎంపిక చేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా వాసి అయిన కానుగంటి శ్రీశైలం నీడ్స్ యన్ జీ ఓ (మంచి పరిసరాల విధ్యా అభివృద్ధి సంస్థ ) ద్వారా సేవారంగం లో విశిష్ట సేవలను నిస్వార్ధంగా నిరుపేదలకు, అనాథలకు, రైతులకు, బాలకార్మికుల కు నిత్యం సేవలను అందిస్తున్నందుకు గుర్తించి మహనీయులు స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు 2024 ను కానుగంటి శ్రీశైలం ను ఎంపిక చేయడం జరిగింది. ఆదివారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైద్రాబాద్ లో ప్రముఖులు కేంద్ర మాజీ మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాలాచార్యులు మరియు దైవజ్ఞ శర్మ,ప్రముఖ సినీ నటులు పృథ్వీ రాజ్,వల్లూరి ఫౌండేషన్ శ్రీనివాస రాజు గార్ల చేతుల మీదుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు ను కానుగంటి శ్రీశైలం కు అందజేసి సన్మానం చేసి సత్కారించడం జరిగింది.ఈ సందర్భంగా కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషం గా ఆనందంగా ఉందని భవిష్యత్ లో కూడా నిస్వార్ధంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని నన్ను ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఈ అవార్డు కు ఎంపిక చేసిన ప్రగతి ఫౌండేషన్ వారికి మరియు సేవాకార్యక్రమాలు సమాజానికి పరిచయం చేస్తున్న మీడియా ప్రతినిధులకు, మిత్రులకు, స్వచ్ఛంద సంస్థ వారికి, నా కుటుంభ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సన్మానం తెలుగు రాష్ట్రాలలో నుండి 100 మంది సమాజ సేవకులు, కవులు, కళాకారులు పొంది అవార్డులు స్వీకరించడం జరిగింది అని నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత కానుగంటి శ్రీశైలం పత్రికల వారికి తెలియజేసారు.



## బీసీ కాలనీలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 19 చింతపల్లి మండల కేంద్రంలో గల బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థని పొడగించి నూతనంగా డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పలు అభివృద్ధి శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులతో కలిసి గోవిందు యాదగిరి అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ సలీం , సిద్దిక్,గజ్జె శ్రీనివాస్,గోవిందు రఘు ,గజ్జె అభినవ్ ,కొప్పుల శ్రీను,గుడెల్లి కోటేష్,గుడెల్లి రాజేష్ ,కొప్పుల శ్రీనాథ్ ,పాల్వాయి కార్తిక్ ,గునుకుల హరీష్ పాల్గొన్నారు .




## మహేశ్వరం మండలం కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ నూతన కారును ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 19 : మహేశ్వరం మండలం కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ తీసుకున్న హ్యుందాయ్ క్రియేట్ కారును తను ఎంతగానో అభిమానించే నాయకురాలు గౌరవ మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు పి. సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిచారు.ఈ సందర్బంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతు ఆదిల్ నువ్వు దినదినాభివద్ధి చెందుతూ ఇలాంటి కార్లు మరెన్నో కొనాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గౌరవ కర్నాటి మనోహర్,యువనాయకులు గౌరవ మినాజ్ పటేల్,%ఖూజూ% వైస్ చైర్మన్ గౌరవ దేవవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఎండి తాండా మాజీ సర్పంచ్లు గౌరవ మేగవత్ రాజు నాయక్, దిల్వార్ గూడ చెంద్ర గౌరవ శేకర్ రెడ్డి,%ఖూజూ% డైరెక్టర్ కడమోని ప్రభాకర్,అలాగే కందుకూరు మండల గౌరవ మాజీ సర్పంచ్ లు నాయకులు,వద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 19: (వార్త మిర్రర్ న్యూస్): విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చైర్మన్ మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయాలని సూచించారు. ఎంపీటీసీ యాదగిరి, రాజేశ్వర్ గౌడ్, నరసింహారెడ్డి ఉన్నారు.



## చత్రపతి శివాజీ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 : చత్రపతి శివాజీ మహారాజ్ గారి 394వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లేలగూడ చందన చెరువు కట్టపైన గల చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి గటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన మీర్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి,కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్,రవి నాయక్,బొక్క రాజేందర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు సిద్ధాల బీరప్ప,సాయినాథ్ రెడ్డి,రాజ్ కుమార్,ప్రవీణ్ రెడ్డి,శిశుపాల్ రెడ్డి, కాంటేస్తేడ్ కార్పొరేటర్లు సిరూర్ బాల్ రాజ్,సునీత బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పొద్దటూర్ లో ఘనంగా చత్రపతి శివాజీ 139 వ జయంతి ఉత్సవాలు

శంకర్ పల్లి: ఫిబ్రవరి 19:(వార్త మిర్రర్ న్యూస్ )చత్రపతి శివాజీ మహారాజ్ 139 వ జయంతి వేడుకలు, పొద్దుటూరు గ్రామంలో ఘనంగా జరిగాయి. చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన, చత్రపతి శివాజీ జయంతి వేడుకలకు, పొద్దుటూరు గ్రామ ఎంపీటీసీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ బండ నరసింహ..., కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వీరనారీమణి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చత్రపతి శివాజీ భారీ విగ్రహానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టారు .., ఈ సందర్భంగా భారతదేశం కోసం ఆయన చేసిన, విశేషమైన పోరాటాన్ని, త్యాగాన్ని, స్మరించుకుంటూ..., శివాజీ మాతృమూర్తి, ఆయనకు జన్మించిన గడ్డపైన, ప్రజల పైన, ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పించిందని, పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం, తన తల్లి వద్దనే నేర్చుకున్నాడని, తన చిన్న వయసులోనే, సకల విద్యలలో,యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడని. భారతదేశ రాజులలోనే, గొప్ప పరిపాలకుడిగా, చత్రపతి శివాజీ చరిత్రలో నిలిచిపోయాడని, నేటి యువత కూడా ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా, నిర్వాహకులు అందరికీ స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు, మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, గ్రామ ఎంపిటిసి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, కాషాయపు జెండా ఎత్తి, బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, మాజీ గ్రామపంచాయతీ కో ఆప్షన్ మెంబర్ కవేలి జంగారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్స్, కవేలి రామ్ రెడ్డి, చాకలి రాములు, కవేలి గోవర్ధన్ రెడ్డి నాని రత్నం. సుధాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, నాని మల్లేశ, యువజన సంఘాల నాయకులు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని 19, 21, 22 వార్డులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ అనురాధ రామిరెడ్డి, వైస్ చైర్పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కొషిక ఐలయ్య, కౌన్సిలర్ లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కవితా శేఖర్ గౌడ్, హరిత యాదగిరి, అనురాధ దర్శన్, భాగ్యమ్మ ధనరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ భీమ్ రెడ్డి, తాడి చెట్టు అశోక్ గౌడ్, కొత్త కురుమ కుమార్, గుడ్ల అర్జున్, వెంకట్ రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం పట్టుకున్న అధికారులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19 రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నమ్మదగిన రహస్య సమాచారం మేరకు గుర్తుతెలియని వ్యక్తులు దాదాపు 12 క్వింటాళ్ల బియ్యాన్ని పశువుల కొట్టంలో దాయగా వాటిని పట్టుకొని జగిత్యాల లోని ఎంఎస్-ఎల్ పాయింట్ కు తరలించినట్టు జగిత్యాల సివిల్ సప్లై డిటి వరప్రసాద్, మల్యాల సివిల్ సప్లై డిటి బూసరాజు శ్రీనివాస్, మల్యాల సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ లు, స్వామి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్యా లు పట్టుకున్నారు ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూ పిడిఎఫ్ బియ్యం ఎవరైనా అక్రమ రవాణా నిల్వ చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.



## సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలి

### యువతలో ఐక్యమత్యం సోదరభావం ఏర్పడడానికి క్రీడలు దోహదం

### ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా క్రికెట్ పోటీలు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

వార్తమిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 19సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో జరిగే శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో నిర్వహించే క్రికెట్ పోటీల కరపత్రాన్ని యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల్లో గ్రామంలోని క్రీడాకారులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని క్రీడల వల్ల యువత లో సేవాభావం సోదరభావం ఐక్యమత్యం ఏర్పడుతాయని అని అన్నారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కల్గుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషా, దాసరామోని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసయ్య గౌడ్, సాతిరి ఎల్లేష్,మార సురేష్, డాక్టర్ దశరథ, మాధగోని జంగయ్య, ఎన్నిద్దుల సురేష్,మాణిపాటి వెంకటేష్, చంద్రకాంత్ నాయక్, బుట్టి కృష్ణ, ఆమంచ కృష్ణ, రావుల యాదయ్య, చెనమోని శంకర్,మంకు ప్రవీణ్, రావుల రాఘవ, వేదిరే సికిందర్ రెడ్డి,రావుల నాగరాజు, ధన్నే మహేష్, పంబాల శివ, జిలమోని శ్రీను, కిషోర్, రాయుడు, చీమర్ల గణేష్ ,పంభాల శ్రవణ్, ఇంద్రోజు సాయి, వికాస్ చారి, లింగస్వామి, శంకర్ పాల్గొన్నారు.

## బాలరత్న అవార్డు పొందిన ఇటిక్యాల చిన్నారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19



రాయికల్ మండలంలోని ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న మల్యాల నరేష్ లత ల కూతురు మల్యాల నేహాశ్రీ చిన్నతనం నుండి భరతనాట్యం,ఫోక్ డాన్స్,సినిమాల డ్యాన్స్ లలో శిక్షణ పొందుతూ ఇటివలే మాస్క్ ఫిలిం ఇన్స్టిట్యూట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఆధ్వర్యంలో జూనియర్ డ్యాన్స్ పోటీలు నిర్వహించగా అందులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కామెడీ నటుడు యూట్యూబ్ స్టార్ సదయ్య చేతుల మీదుగా అవార్డు, సర్టిఫికెట్ అందుకున్నారు. చిన్నతన ంలోనే నాలుగు జిల్లాలు నిర్వహించిన పోటీలలో పాల్గొని మొదటి బహుమతి గెలుపొంది ఇటిక్యాల గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన నేహాశ్రీ ని గ్రామస్తులు,పలువురు అభినందించారు.



## లయన్స్ క్లబ్ వారి ప్రతిభ పురస్కార అవార్డులు

కోరుట్ల,వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19.

కోరుట్ల కోటి నవదుర్గ, మహిళ లయన్స్ క్లబ్ కు 2022-2023 లాయన నాస్టిక్ సంవత్సరానికి 320గా కోరుట్ల పరిసర ప్రాంత ప్రజలకు, ఉచిత సేవలు అందించినందుకు గాను, మంచిర్యాలలో జరిగిన లయన్స్ ప్రతి పురస్కార అవార్డుగా బెస్ట్ ప్రెసిడెంట్ గా, ఆడెపు కమల మధు, బెస్ట్ సెక్రెటరీగ రమ, బెస్ట్ ట్రెసారర్ గా వనపర్తి రమ్య చంద్రమోహన్, బెస్ట్ జోన్ చైర్మన్ గా చాప వందనకు అవార్డులు ప్రధానం చేశారు.

## ఎంపీ అరవింద్ పై అసత్యపు ప్రచారాలు మానుకోవాలి

### పార్టీ క్రమశిక్షణకు కార్యకర్తలు కట్టుబడి ఉండాలి

### బిజెపి సీనియర్ లీడర్ డాక్టర్ చిట్నేని రఘు



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 19:రాజకీయ లబ్ది కొరకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై ప్రతిపక్ష నేతల కుట్రలతో కొందరు చేస్తున్న ప్రచారాలు మానుకోవాలని భారతీయ జనతా పార్టీ ఆదేశాలు క్రమశిక్షణకు కార్యకర్తలు కట్టుబడి ఉండాలన్నారు క్రమశిక్షణ రాహిత్యానికి ఎటువంటి చోటు కల్పించ కూడదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి. మరోవైపు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ బలమైన శక్తిగా తయారైనది. జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీ అరవింద్ నేతృత్వంలో బిజెపి నిర్ణయాత్మక శక్తిగా ఎదిగింది. ఎంపీ అరవింద్ పై ప్రతిపక్ష నేతల కుట్రల వల్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి ఈ అసత్య ప్రచారాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు దీటుగా ఎదుర్కొంటున్నారు ఎంపీ అరవింద్ ను గానీ బిజెపి పార్టీని గానీ బలహీనపరచడానికి అసత్యపు ప్రచారాలకు పాల్పడితే మరింత బలపడడం ఖాయం పార్టీ అధిష్టానం ఏది నిర్ణయించిన పార్టీ నిర్ణయాలకు ప్రతీ కార్యకర్త కట్టుబడి ఉంటాడు ఎంపీ అరవింద్ రాజకీయ చతురత వల్లనే గతంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాషాయ జెండాను ఎగురవేసిన విషయం తెలిసింది. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సైతం మరో మారు బిజెపి సత్తాను చాటి కాషాయ రెపరెపలు చూపిస్తామని ఇప్పటికైనా ఎంపీ అరవింద్ పై దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు



## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాయికల్ నూతన ఎంపిడిఓ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 19రాయికల్ మండలం ఎంపిడిఓ గా నూతనంగా నియామకం అయిన చిరంజీవి జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి కి, పారిశుద్యానికి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.



## బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు షాక్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 19: (వార్త మిర్రర్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూసే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఒకటవ వార్డు కౌన్సిలర్ సంతోష్ రాథోడ్, బిజెపి పార్టీకి చెందిన 10వ వార్డు కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇద్దరు కౌన్సిలర్లకు భీమ్ భరత్ పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, వై ప్రకాష్, రాములు, తౌఫిక్, శ్రీధర్, రవీందర్ రెడ్డి, అనంత్ రెడ్డి, శశికాంత్, మహబూబ్ హుస్సేన్, అస్లాం, ప్రశాంత్, ప్రవీణ్, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి కాశెట్టి మోహన్, శివయాదవ్, నసిరుద్దీన్, శ్రీకాంత్, మల్లికార్జున్ ఉన్నారు.

## విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లు సస్పెన్షన్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:- (వార్త మిర్రర్ మిర్యాలగూడ టీఎస్పీడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ ట్రాన్స్కో సీఎండి సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల త్రిపురారం మండలంలో ట్రాన్స్ఫార్మర్ మరమతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎల్సి తీసుకోవడంలో నిర్లక్ష్యం, వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించి నందుకు గాను సస్పెండ్ చేసినట్టు తెలిసింది. త్రిపు రారం మండల సబ్ స్టేషన్ వద్ద రైతులు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో ఆ విషయం సీఎండి దృష్టికి వెళ్ళింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు సమగ్ర వివరాలను తెప్పించుకొని విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు సమాచారం. కాగా నల్గొండ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కూడా షోకాజు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ఈ విషయంపై డిఈ వెంకటేశ్వర్లు ను వివరణ కోరెందుకు ఫోన్లో యత్నించగా స్పందించలేదు. కింది స్థాయి అధికారులు సిబ్బంది మాత్రం అంత చిన్న తప్పుకు సస్పెండ్ చేయాలని బదిలీ అయి ఉండవచ్చని పేర్కొంటున్నారు.



## మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా వీరస్వామి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్గా ఎల్.వీరస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపేటకు బదిలీపై వెళ్లారు. నారాయణపేట్ జిల్లా ఇన్చార్జి ఆర్టీవో గా పనిచేసిన వీరస్వామి బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు.వీరస్వామి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కుర మొద్ద గ్రామం కాగా 2012లో ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ తో పాటు రంగారెడ్డి జిల్లాలలో విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనల కచ్చితంగా పాటించాలన్నారు వాహనాదారులు ఇన్సూరెన్స్, పర్మినెంట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్ప సరిగా లైసెన్స్ పొంది ఉండాలని కోరారు. గూడ్స్ వాహనదారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలన్నారు. భద్రతాపరమైన రేడియం స్టిక్కర్లు వేయించడం, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, ట్యాక్స్ కు సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కచ్చితంగా వాహనంతో పాటు ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మాత్రమే వాహనాలను అప్పగించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా లైసెన్స్, హెల్మెట్ ను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరస్వామికి సిబ్బంది సాధరంగా స్వాగతం పలికారు.

## ఎర్రగుంట లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 19.. మరాఠా యోధుడు,హైందవ సామ్రాజ్య నిర్మాత, బహుజన చక్రవర్తి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహరాజ్ 394 వ జయంతి ఉత్సవాలను ఎర్రగుంట లో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా మరాఠాల ఆరాధ్యులు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి బీ ఆర్ఎస్ నాయకులు అనిల్ సర్వదే, శివమంగొాలు, జంగం అశోక్, నరేష్, నర్సింగ్, భరత్, లడ్డు అభిమానులు పాల్గొన్నారు.





## రావుల శ్రీనివాస్ దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన జడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ లో భువనగిరి పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , యాట కుమార్ , బచ్చు వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## సొంతగూటికి చేరిన కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్

అబ్దుల్లా పూర్ మెట్, వార్త మిర్రర్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ 19వ వార్డ్ కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రామిరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కౌశిక ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నారని కవిత మాట్లాడుతూ... సొంత గోటికి రావడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## మెగా డీఎస్సీని ప్రకటించాలి
## కూచిమల్ల నాగేష్ మాలమహానాడు మండలఉపాధ్యక్షులు



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 19మెగా డీఎస్సీ కోసం బీఈడీ,డీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని లోక్ సభ ఎన్నికల కోడ్ రాకముందే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ప్రకటించిన 5089 పోస్టులకుగాను మరో 20 వేల పోస్టులు అదనంగా కలిపి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన అన్నారు.ఊరుకో బడి అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అదే ప్రాతిపదికన సెకండ్ గ్రేట్ టీచర్లు స్కూల్ అసిస్టెంట్లు వ్యాయామ ఉపాధ్యాయులు క్రాఫ్ ఆర్ట్ టీచర్లు మొదలగు అన్ని ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని కోరారు.





## మిర్యాలగూడలో 24న సంత్ సేవాలాల్ జయంతి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలో గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఈ నెల 24న అధికారికంగా నిర్వహించే విషయంపై రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతోఆర్డీఓ బిచెన్నయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ గిరిజనులకే కాదు ఎంతో మంది హైందవులకు ఆరాధ్య దైవం వారి జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు. వారి జయంతి వేడుకలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం చాలా ఆనందించదగిన విషయమని అన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ నెల 24న అధికారికంగా నిర్వహించబోయే జయంతి వేడుకల్లో గిరిజన సోదరులు అధికసంఖ్యలో రాజకీయాలకతీతంగా గిరిజనుల ఐక్యతను చాటి చెప్పే విధంగా పాల్గొనాలని అన్నారు .. మన మిర్యాలగూడ నియోజకవర్గ గిరిజనుల ఐక్యత గురించి ఇక్కడ మనం నిర్వహించే శ్రీ సంత్ సేవా లాల్ జయంతి వేడుకల గురించి రాష్టం మొత్తం మాట్లాడుకునేలా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు గిరిజన పెద్దలు డిసిసి అధ్యక్షుడు కెశంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు డి. స్కైలాబ్ నాయక్, సిద్ధునాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల జడ్పిటిసి లలిత హాతీరం, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ డిచిట్టిబాబునాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.దశరధనాయక్, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.రతన్ సింగ్, టీడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాన్యానాయక్, సిపిఐ నాయకులు డి. లింగానాయక్ నాగునాయక్, అశోక్ నాయక్, శీనునాయక్, పాండునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.




## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి
### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లాప్రతినిధి: ఫిబ్రవరి 19:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఒకే కుటుంబంలోని ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో నమోదు అయిన వారిని ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఫారం 8 ద్వారా పోలింగ్ కేంద్రం మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవడం జరుగుతున్నదని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ దివాకర కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, జగిత్యాల ఇంఛార్జి ఆర్డీఓ ఎస్ డి ఎస్ శ్రీనివాస్ తహశీల్దార్లు వరందన్, చైతన్య తదితరులు పాల్గోన్నారు

## కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం...... వీరమళ్ళ కార్తీక్ గౌడ్



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 19( వార్త మిర్రర్ ):బీసీ కులగణన నిర్ణయం చారిత్రాత్మక మని,కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు .ఈ సందర్భంగా వీరమల్ల కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కులగుణన చేయడం వల్ల బీసీల యొక్క సామాజిక స్థితిగతులు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బీసీల జనాభా లెక్కలు లేనందున న్యాయ స్థానాలు రిజర్వేషన్లను కొట్టేస్తున్నాయని అన్నారు.జనగణన వల్ల స్థానిక సంస్థల్లో చట్టసభల్లో బీసీల వాటా ఎంత ఉండాలో తెలుస్తుందని,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపునకు జనగణన ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీలో కులగణన పై బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించడం పట్ల యావత్తు బీసీల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు,స్థానిక ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వేంకటేశం,క్యాబినెట్ మంత్రులకు,కులగణన పై చర్చలో పాల్గొన్న శాసన సభ్యులకు,ఆమోదానికి మద్దతు తెలిపిన బీఆర్ఎస్,బీజేపీ,సీపీఐ,ఎంఐఎం పార్టీలకి ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు
### మన్సురాబాద్ లో చత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పించిన ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కడి ప్రభాకర్ రెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి.చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఎల్. బి నగర్ నియోజకవర్గము మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీ లో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎల్. బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.... మరాఠా సామ్రాజన్ని నెలకొల్పి మచ్చలేని వ్యక్తిత్వంలో మతసామరస్యంతో స్త్రీలను గౌరవించడం ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించిన సాహసి, సహన శీలి వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియడారు. చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన పై ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కళ్లెం నర్సింహా రెడ్డి,కెకెసి రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రెడ్డి,మన్సూరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆలూరి పుల్లయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృధ్వీరాజ్, మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మహేందర్ మరియు జడ్జెస్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి19( వార్త ర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండల జనగాం గ్రామంలో శివ సేన యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి మహరాజ్ శివాజీ జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివ సేన యూత్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఐతరాజు రవి మాట్లాడుతూ శివాజీ చేసిన సేవలు మనం ఎప్పుడు మరవకూడదు .అలాగే శివాజీ ఆలోచన విధానాల పట్ల మనం నిరంతరం పోరాటం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన అధ్యక్షులు బైకాని సురేష్ ,కమిటీ సభ్యులు అర్జున్,నవీన్ ,మహేష్,శ్రీకాంత్,వంశీ,బంగారు రాజు, కృష్ణా,ఆకాష్,తదితరులు పాల్గొన్నారు



## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 19( వార్త మిర్రర్ ):యాద్రాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో సోమవారం రోజు అఖండ హిందూ హృదయ సామ్రాట్, హిందూ ధర్మ రక్షకుడు, శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. "ధర్మాన్ని కాపాడటం కోసం ఎంతటి యుద్ధానికైనా వెనుకడుగు వేయని గొప్ప చరిత్ర శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్ర అని, కన్నతల్లి మాట జవదాటని చత్రపతి శివాజీ మహారాజ్ లాంటి మహోన్నతమైనటువంటి వారి చరిత్రను ఈనాటి పాఠ్యపుస్తకాలలో చేర్చి ఇప్పటి యువతకు అలాంటి చరిత్రను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో బొమ్మని రఘు, మొగుదాల యాదగిరి, ఆవుల రాజుయాదవ్ ,చింతల గణేష్ గౌడ్,వీరమళ్ళ అరుణ్,రాసాల సాగర్ తదితరులు పాల్గొన్నారురాపర్తి ప్రదీప్ గౌడ్ ప్రధాన కార్యదర్శి హనుమాన్ యూత్



## సిద్దిపేట: మేడారం జాతరకు ఆరు వేల ప్రత్యేక బస్సులు

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 19 ఫిబ్రవరి

భీమదేవరపల్లి: హుస్నాబాద్ ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టిఎస్ఆర్టిసి అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు ఈనెల 21 నుంచి 24 వరకు మేడారం మహా జాతర జరుగుతుండగా భక్తుల రద్దీ దృష్ట్యా ఈనెల 18 నుంచి 25 తేదీ వరకు 8 రోజులపాటు 6000 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపనున్నట్లు ఆయన తెలిపారు



## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సావాలకు జన్నాయికోడె యుగంధర్ 25,116 /-రూ,,లు విరాళం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సావాలకు నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు, జెఏఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ప్రో,,,జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నాయికోడె యుగంధర్ 25,116/- రూ,,లు విరాళంగా రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ ప్రజా ప్రతినిదులు,అఖిల పక్ష నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## చింతపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే


చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 19 సోమవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ చింతపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పర్యటన మల్లారెడ్డిపల్లి, చింతపల్లి, తీదేడు, నెలవలపల్లి, ఉప్పరపల్లి, గడియ గౌరారం, వర్కాల, కిష్టరాయినిపల్లి, ధైర్యపురి తండ, కుర్మేడు, ప్రశాంతపూరి తండ, చాకలి సేరిపల్లి, మదనాపురం, పోలేపల్లి, గొడకొండ్ల గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణాలకు కోటి రూపాయల వ్యయంతో శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మాల్ లో ఓ ఫంక్షన్ ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఊరె లక్ష్మణ్, గొడుకొండ్ల వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అంగిరేకుల గోపాల్, ఆలయాల పాలక వర్గానికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ కు శాలువాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్క కార్యకర్తని గుర్తుపెట్టుకుంటానని, నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొడుకొండ్ల ఎంపీపీ కొండూరు భవాని పవన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, ఖలీల్ బేగ్, రవి నాయక్, గుండ్లపల్లి నరసింహ్మారెడ్డి, దొంతం సంజీవరెడ్డి, హరినాయక్ ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిష్ట వేసిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

## గ్రామాలలో పాలన పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

## సామాజిక కార్యకర్త నజీర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 : ఒకే గ్రామపంచాయతీలో ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసి విధులు నిర్వహిస్తున్నా గ్రామపంచాయతీ కార్యదర్శులకు వెంటనే బదిలీలు చేపట్టాలని సామాజిక కార్యకర్త నజీర్ డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ జిల్లాల కలెక్టర్లకు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు పోస్ట్ ద్వారా వినతి పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2015 వ సంవత్సరంలో జారీ చేసిన జి.ఓ. నెంబర్ 57 ప్రకారం పంచాయితి కార్యదర్శులు సొంత మండలల లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించకూడదని ఉన్నప్పటికీ విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సొంత మండలాలలో విధులు నిర్వహించడం వల్ల సంబంధిత మండల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019లో జెపిఎస్ ఉద్యోగ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాలను సొంత మండలాలకు చెందిన వారిని పంచాయతీ కార్యదర్శి గా నియమించిందని పేర్కొన్నారు.వాస్తవానికి జిఓ. 57 ప్రకారం సొంత మండలానికి కాకుండా వేరే మండలంలో నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వాలని నిబంధన ఉందని తెలిపారు. అప్పటి కమిషనర్ గతంలో ఎన్నడూ లేని విధంగా సొంత మండలానికి చెందిన వారికి పంచాయతీ కార్యదర్శుల పోస్టింగ్ ఇచ్చారని ఆరోపించారు.గత 2014 లో రిక్రూట్ అయిన పంచాయితి కార్యదర్శులకు, అంతకు ముందు వున్న పంచాయితి కార్యదర్శులకు కూడా సొంత మండలాల్లో పోస్టింగ్ కానీ, ట్రాన్స్ఫర్ కానీ చేయలేదని, 2019లో భర్తీ చేసిన పోస్టులలో ఒకే మండలంలో 10 నుండి 15 మంది కార్యదర్శులు సొంత మండలానికి చెందినవారే ఉంటున్నారనిఅన్నారు. లోకల్ ఎంపిటిసి, సర్పంచ్, ఎంపిపి, జడ్పి టిసిలు వారి బంధువులే కావటం వల్ల పాలనలో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.ఏ మండంలో పంచాయితి కార్యదర్శుల పోస్ట్ ఖాళీ ఏర్పడితే ఆ స్థానానికి ఆ మండలానికి సంబంధించిన వారే లోకల్ నాయకుల సహకారంతో పోస్టింగ్ పొందుతున్నారని, ప్రస్తుతం బదిలీలు లేవని అయినా అన్ని జిల్లాలో ఎన్నో బదిలీలు జరిగాయని ఆరోపించారు. ఇప్పటికైనా విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టి పెట్టి ఒకే చోట తిష్ట వేసిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలని, గ్రామాలలో పాలన పారదర్శకంగా, సజావుగా జరిగే విధంగాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా సర్వేల్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 19( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల పరిధిలోని సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరామలింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు సర్వేల్ ఓపెన్ టు ఆల్ గేమ్స్ నారాయణపూర్ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,సర్వేల్ ఎంపిటిసి,ఈసం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ,నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఏపూరి సతీష్,నోముల మాధవరెడ్డి,సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,షేక్ షబ్బీర్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి,కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బోయ నరసింహా, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గాదరి శంకరయ్య,శ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ దేవాలయం చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ ,8వ మాజీ వార్డ్ నెంబర్ చిలకరాజు రాజు,వెల్లంకి సాయి,కొండల లింగస్వామి,అజాస్,వద్దేపల్లి రాజు,నందగిరి జగత్,సర్వేల్, సర్వేల్ గ్రామపంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కరాబర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం అరేగూడెం గ్రామంలో అరేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన పోరాట ఔన్నత్యాన్ని గుర్తు చేశారు.అనంతరం ఇటీవల అకాల మరణం చెందిన సిందే అంజయ్య కుటుంబానికి 44 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగంపల్లి శ్యామ్ సుందర్, గ్రామశాఖ అధ్యక్షులు మురాల రామ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి నాగంపల్లి కిషోర్, లడే రాములు, మురాల తిరుమలేష్,రామకృష్ణ, శేఖర్, శ్రీనివాస్, వినయ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతలను దర్శించుకున్న రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఐ పి ఎస్ జాతర బందోబస్తు నిర్వహణపై కీలక సూచనలు

మేడారం, ఫిబ్రవరి,19,వార్త మిర్రర్ ఈరోజు సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఐపిఎస్ ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు సమ్మక్క సారళమ్మ జాతర సందర్శించి వనదేవతలకు మొక్కులు చెల్లించారు. అనంతరం నోడల్ అధికారుల సమావేశంలో జాతర సందర్భంగా డీజీపీ ప్రసంగిస్తూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర సమ్మక్క సారలమ్మ జాతర అని రెండు కోట్లకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రాబోవు నాలుగు రోజులు జాతర నిర్వహణలో చాలా ముఖ్యమని సిబ్బందికి డ్యూటీ పాయింట్ల వద్ద సరైన అవగాహన కల్పించాలని తెలియజేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ జాతర నిర్వహణలో ప్రథమ స్థానం కలిగి ఉంటుందని దానికి అనుగుణంగా సిబ్బందిని కేటాయించి ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్రింది స్థాయి సిబ్బందికి పై అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డి ఐ పి ఎస్,వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి ఐ పి ఎస్,ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ ఆదిలాబాద్ ఎస్ పి గౌష్ ఆలం ఐ పి ఎస్, రూపేష్ ఐ పి ఎస్ ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రాచీన శివాలయం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 19( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రాచీన శివాలయం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మహా శివరాత్రి 21 బ్రహ్మోత్సవాల జాతర. మార్చి 06.03.2024 బుధవారం నుండి 09.03.2024 శనివారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఈ కార్యక్రమంలోఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, శివాలయం అధ్యక్షుడు పాలకూర యాదయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు పాలకూర గిరి గౌడ్, కేశవులు సూరపల్లి జవహర్,పాలకూర వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దంగుల నరసింహ, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్,మందుగుల బాలకృష్ణ,జనార్ధన్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణము అభివృద్ధి దృక్పథాలు అనే అంశంపై ఈనెల 26 నుంచి ఓయూలో జాతీయ సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 19.... ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ ( సామాజిక శాస్త్రం ) డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో"తెలంగాణ పునర్నిర్మాణము- అభివృద్ధి దృక్పథాలు" అనే అంశంపై ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు నేషనల్ సెమినార్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి. గణేష్ తెలిపారు. ఈ నెల 26న ఓయూ ఆర్ట్స్ కళాశాల లోని 133 హాల్ లో ఉదయం 10 గంటలకు జాతీయ సదస్సు ప్రారంభం అవుతుందని చెప్పారు. ప్రారంభ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ, హౌసింగ్, సమాచార -పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే సదస్సుకు గౌరవ అతిథిగా ఓయూ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ డి .రవీందర్ యాదవ్, కీలకోపన్యాసకులుగా ప్రొఫెసర్ . కోదండరాం లు హాజరవుతున్నట్లు ప్రొఫెసర్ సి. గణేష్ తెలిపారు. ప్రారంభ సదస్సు అనంతరం ఒక ప్లీనరీ సెషన్ ఉంటుందన్నారు. " తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ " సంబంధించి వివిధ అంశాలపై పలువురు ప్రముఖులు ఇందులో అకాడమీషన్స్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, బ్యూరోక్రాట్స్, పత్రికా సంపాదకులు, పలు అంశాలపై నిష్ణాతులు ప్రసంగిస్తారని వివరించారు. మూడు రోజులపాటు జరిగే జాతీయ సదస్సులో చర్చలు ఉంటాయన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్సు, రీసెర్చ్ స్కాలర్స్ తమ పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని చెప్పారు.



## భువనగిరి అసెంబ్లీ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 19

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో సోమవారం రోజున భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం క్యాంపు కార్యాలయన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగాప్రారంభించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని భువనగిరి, బీబీనగర్,పోచంపల్లి, వలిగొండ మండలాల ప్రజల అవసరాల నిమిత్తం ఈ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.ఈ క్యాంపు కార్యాలయాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,తుమ్మల యుగంధర్ రెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి,బద్ధం సంజీవరెడ్డి, గరశె రవి పల్సం సతీష్ గౌడ్,కళ్లెం లక్ష్మారెడ్డి, గుండు దానయ్య, రేకుల ప్రభాకర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య,బత్తిని లింగయ్య,కాసుల వెంకన్న,బత్తిని సహదేవ్,మారగోని నరసింహ,దండి మల్లికార్జున్,రమేష్ యాదవ్,ఎలిమినేట్ సత్యనారాయణ, షర్ఫుద్దీన్,బొడిగె నరసింహ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నంలో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక సమావేశం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 19 సోమవారం నాడు ఇబ్రహీంపట్నం భారత్ గార్డెన్లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆర్ఎంపి ,పిఎంపి , వైద్యుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డా,అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎంపి ,పిఎంపి , వైద్యుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డా,అశోక్ ఉక్కుల మాట్లాడుతూ. ఆర్.ఎం.పి వైద్యులకు 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. ఆర్ఎంపి వైద్యుల పై దాడులు వెంటనే ఆపాలని అన్నారు హాస్పిటల్లో ఎక్కువ మందులు నిల్వ ఉంచకూడదని అన్నారు. ఆర్ఎంపి వైద్యులకు ఏ సమస్య వచ్చినా ముందుంటా అన్నారు. రాష్ట్రాలోని అన్ని సంఘాలను కలుపుకొనితెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక గా ఏర్పడింది అన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డా,పీటర్, మంచామండల అధ్యక్షుడు డా"ఎండీ . జంగీర్, యాచారం మండల అధ్యక్షుడు డా,మంద.మహేందర్,ప్రధాన కార్యదర్శి డా,సామ నిరంజన్, తుర్క యాంజల్ అధ్యక్షుడు డా,సి. రామకృష్ణ, డా,మోహన్ చారి, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు డా,ఖాజా ఖాన్, డా,యూనిస్, హయత్నగర్ మండల అధ్యక్షుడు డా,విప్ప.వెంకటేశ్వర్లు,డా,శంకర్, డా,నర్సింహగౌడ్, డా,హిరలాల్, డా,లక్ష్మణ్, పాల్గొన్నారు





## సి.సి రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19.

కోరుట్ల మండలం లోని పైడి మడుగు, జోగన్ పల్లి గ్రామాలలో సి.సి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం రోజున పరిశీలించారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే కోరుట్ల నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్, పైడి మడుగు గ్రామ శాఖ అధ్యక్షులు జనార్ధన్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్,పైడి మడుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యకల రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వలిగొండ శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా అధికారి శ్రీ సుధీర్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 19యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ శాఖ గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి శ్రీ సుధీర్ సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగి కష్టపడి చదివి పైకి రావాలని కోరారు పాఠకులు ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు అనంతరం గ్రంథాల పరిసరాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాల సంస్థ లైబ్రేరియన్ శ్రీ సుధీర్ గ్రంథాల ఇన్చార్జి సిపి ఆంజనేయులురాఘవేందర్ క్రాంతి పబ్బు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## సోమనాథ ఇంటర్నేషనల్ సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహర్షుల విగ్రహం ప్రతిష్టాపన

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19

చౌటుప్పల పట్టణ కేంద్రంలో 14,వ వార్డులో పాటిమీది ఆంజనేయస్వామి ఆలయం పక్కన శ్రీ సోమనాథ క్షేత్ర యోగాలయ, నూతన భావన ప్రారంభోత్సవంశ్రీ సోమనాథ మహర్షుల వారి విగ్రహావిష్కరణ మహోత్సవము కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు.చైర్మన్ గారి చేతుల మీదుగా శ్రీ సోమనాథ మహర్షుల విగ్రహం ప్రతిష్టాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోమనాథ విగ్రహ దాత కృష్ణప్రసాద్ గుప్త, స్థలదాత బడుగు మాణిక్యం, బడుగు నరసింహా,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగల్ల విజయ సతీష్, మాజీ ఎక్స్ ఎంపీపీ బొంగు జంగయ్య, తదితరులు పాల్గొన్నారు



## ఛత్రపతి శివాజి జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19.

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో గ్రామ యువత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఛత్రపతి శివాజి ఆశయ సాధనకు ప్రతి ఒక్క యువత కృషి చేసి ,ఆయన అడుగు జాడల్లో నడవాలని అన్నారు.అనంతరం విగ్రహ దాత బద్దం తిరుపతి రెడ్డి కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ గ్రామ ఉప సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సైదిరెడ్డి



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 19 ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా వి.సైదిరెడ్డి సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమమద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అవాంఛనీయ సంఘటనలు ఎక్కడ జరిగినా, అపరిచిత వ్యక్తులపై అనుమానం వచ్చినా స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. స్టేషన్ సిబ్బంది నూతన సిఐ సైదిరెడ్డిని కాలువాలాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్నంలో పనిచేసిన సిఐ ఆంజనేయులు మలక్పేట్ పోలీసుస్టేషన్ కు బదిలీపై వెళ్ళారు. మల్కాజ్గిరి సిసిఎస్ లో పనిచేసినటువంటి సైదిరెడ్డి ఇబ్రహీంపట్నంకు బదిలీపై వచ్చారు



## గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

### గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు నిధులు కేటాయించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గత సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు మాత్రమే నియమించారని నిధులు మాత్రం కేటాయించలేదని తక్షణమే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రత్యేక నిధి కేటాయించాలని అన్నారు. కాళీ ఖజానాతో గ్రామ పంచాయతీలు నిధులు లేక విలవిల బోతున్నాయని పరిపాలన అగమ్యగోచరంగా మారిందని అన్నారు రాబోయేది వేసవి కాలమని నీటి ఎద్దడి నుండి ప్రజలను కాపాడాలని నిధులను కేటాయించి పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పల్లెలు బాగుంటేనే రాష్ట్రం ప్రగతి పదం వైపు దూసుకెళుతుందని గుర్తు చేశారు.ఈ మండల కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రాగిరి కిష్టయ్య మండల కమిటీ సభ్యులు మర్రి రాంరెడ్డి, పల్లె మధుకృష్ణ, పొట్ట శ్రీనివాస్,కొండే శ్రీశైలం, బోయ యాదయ్య,పల్లె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు..



## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

### శ్రీ మహాగణపతి, నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్టా

### మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

చందంపేట ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ :

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చందంపేట మండలం గాగిళ్ళపురం గ్రామంలో సోమవారం నాడు శ్రీ మహాగణపతి, నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు.అనంతరం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, చందంపేట ఎంపీపీ నూన్సావత్ పార్వతి చందు నాయక్,ఎస్ఎంసి చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,స్థానిక ఎంపీటీసీ తంగిళ్ళ రజిత రామకృష్ణారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్,వెంకటయ్య,నారాయణరెడ్డి,ఎల్లయ్య,ఆర్.ఎం.పి .విజయ్ నాయక్,సుజిత్ కుమార్, ఆనంద్, సుధాకర్, కృష్ణయ్య, సతీష్ ,రుక్మారెడ్డి,బద్దల సత్యనా రాయణ, పచ్చిపాల కృష్ణయ్య,శంకర్, సుభాష్ .రమేష్ .రాజు. అంజి .రాములు. వెంకట్ .వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసిపి జగన్ ను సన్మానించిన బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 19... ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీ గా నూతనంగా బాధ్యత లు తీసుకున్న జి. జగన్ ను బిజెపి నాయకులు మార్యదపూర్వకంగా కలవడం జరిగింది.. బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, షశి, డివిజన్ అధ్యక్షుడు రామువర్మ తదితరులు ఏసిపి జగన్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్యులుని ఘనంగా సన్మానించిన జిల్లా స్వర్ణకారుల సంఘం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 19పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీ కూరెళ్ళ విఠలాచారిని ఘనంగా సన్మానించిన జిల్లా అధ్యక్షులుడాక్టర్ కూరెళ్ళ విఠలాచారి పద్మశ్రీఅవార్డుఅందుకున్నారు,జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి సోమవారం రోజు వెల్లంకి గ్రామంలో జరిగినటువంటి సన్మాన సభలో సన్మానించడం జరిగింది.జిల్లాలోని వివిధ మండలాల స్వర్ణకార సభ్యులు హాజరవ్వడం జరిగింది జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ విశ్వకర్మ బంధువైన విఠలాచారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని మనం అంత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరడం జరిగింది.



## చౌటుప్పల్ పురపాలక పరిధి 113, 114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్ కు వినతి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పునూరి రవి గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19చౌటుప్పల్ పురపాలక పరిధి 113, 114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు చౌటుప్పల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పు నూరి రవి గౌడ్,సోమవారం భువనగిరిలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పురపాలక పరిధి 113, 114 సర్వే నెంబర్లలో గత కొన్ని రోజుల క్రితం ఆర్డీఓ జిల్లా సర్వేర్లతో సర్వే నిర్వహించి, హద్దురాళ్ళు నాటితే కొంతమంది అట్టి ప్రభుత్వ భూమిలో హద్దురాళ్ళను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. 113 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి అధికారులు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని, అయినను కూడా అట్టి నిర్మాణాలు చేపట్టిన వారు ఇప్పటికీ కూడా నిర్మాణాలను కూల్చివేయడం లేదని వాపోయారు. అంతేకాకుండా చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ ఉన్నప్పుడు311,280,08, 13 సర్వే నెంబర్లలో అప్పుడు కొంతమంది రియాల్టర్లు చేసిన వెంచర్ల లో ప్రభుత్వ భూమి 10% భూమిని ప్రభుత్వానికి కేటాయించడం జరిగిందని, అట్టి భూమిని గుర్తించి ప్రభుత్వం అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని, 113, 114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని అందులో అక్రమ నిర్మాణాలు చేసిన వాటిని కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశానని తెలియజేశారు.



## జాతర బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి

మందమర్రి ఫిబ్రవరి:19: వార్త మిర్రర్ ప్రతినిధిఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టీ ఎస్ ఆర్టీసి నడుపుతున్న ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకొని ఆర్టీసి బస్సులలో సురక్షితంగా ప్రయాణం చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి కోరారు.సోమవారం పట్టణం లోనీ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన జాతర ప్రత్యేక బస్సులను ఆయన ప్రారంభించారు.ఈ స దర్భంగా ఆయన మాట్లాడుతూమేడారం వెళ్ళే భక్తుల ప్రయాణ సౌకర్యం కోసం ఆర్టీసి సంస్థ పట్టణం నుండి 55 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాంచందర్,మండల ఇన్చార్జి కడారి జీవన్ కుమార్,జిల్లా నాయకులు సొత్కు సుదర్శన్,సీనియర్ నాయకులు గుడ్ల రమేష్,మాజి ఎన్నేస్యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ లు పాల్గొన్నారు



## బూత్ స్థాయిలో ప్రతీ ఒక్కరూ పని చేయాలి

### ముఖ్య కార్యకర్తలకు ఐడీ కార్డులు జారీ చేస్తాం

### సీనియర్ల సేవలకు గుర్తింపు-కొత్తవారికి తగిన ప్రాధాన్యం

### మహేశ్వరం మండలం ఆత్మీయ సమావేశంలో #KLR

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గంలో ఇతర పార్టీల నేతలు క్యూ కడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తూనే... సీనియర్ల సేవలకు తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు.క్షేత్రస్థాయిలో కష్టపడాలని... బూత్ స్థాయిలో పని చేసినప్పుడే రాబోయే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఏనుగు జంగా రెడ్డి,ద్వేప భాస్కర్ రెడ్డి,సభావత్ కృష్ణా నాయక్,కూన యాదయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నేరేడు గోమ్ము ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ :నేరడు గోమ్ము మండలం పెద్ద మునిగల్ గ్రామం లో చత్రపతి శివాజీ జయంతి సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు జమాల్పూరి విజేయుడు అధ్వర్యంలోజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఛత్రపతి శివాజీ విగ్రహానికి పాల అభిషేకం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ రక్షణే ధ్యానంగా తపించిన ధర్మవీరుడు..హిందుత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా జాతి పౌరుషాన్ని చాటిన శత్రు భయంకరుడు, హిందూ హృదయ సామ్రాట్ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.శివాజీ భవానిదేవి భక్తుడు అని,శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లోయం.అంజి. యన్.రంజిని కుమర్. కె. బాలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి వారి 91వ వార్షిక బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19

సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగాతెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలుని ఓపెన్ టు ఆల్ గేమ్స్ ను నారాయణపురం ఎంపీపీ శ్రీమతి గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీమతి వీరమల్ల భానుమతి వెంకటేష్, చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ గుప్త చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి ఈసం యాదయ్య, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నర్సింహ్మా, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బోయ నర్సింహా, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గాదరి శంకరయ్య, శ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ దేవాలయం చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్, మాజీ వార్డ్ నెంబర్ చిలకరాజు రాజు, వెల్లంకి సాయి, కొండల లింగస్వామి, అజాస్, వడ్డేపల్లి రాజు, నందగిరి జగత్, సర్వేల్ గ్రామపంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, ఈశ్వర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...



## సీరియల్ పోస్టర్ ఆవిష్కరణ

మందమర్రి, ఫిబ్రవరి 19: వార్త మిర్రర్ ప్రతినిధి త్వరలో విడుదల కానున్న ఆటో బతుకులు సీరియల్ పోస్టర్లను పట్టణంలోని పాత బస్టాండ్ లో ఆటో యూనియన్ నాయకులు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటో కార్మికుల జీవితాలను అద్దం పట్టేలా సీరియల్ ను రూపొందించడం జరిగిందని, సీరియల్ 100 ఎపిసోడ్ లతో విడుదల కాబోతుందని తెలిపారు. ఆటో కార్మికులు ఈ సీరియల్ ను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మేడి రాజు,ఉప్పరి సుభాష్, దండిగారి శ్రీకాంత్,సీరియల్ యూనిట్ సభ్యులు పురుషోత్తం, సదానందం, కాంపెల్లి శ్రీనివాస్,పాషా,చారి, రాజు,శ్రీనివాస్, రవి,సాల్మన్ లు పాల్గొన్నారు.

# మేడారం లో రేపటి నుండే అంబులెన్స్ సేవలు ప్రారబంలి



మేడారం, ఫిబ్రవరి 19 వార్త మిర్రర్ నిత్యసేవకులు, బైక్నిత్యసేవకులు, బైక్ అంబులెన్స్ టెక్నిషియన్లు.24 గంటలు పర్యవేక్షిస్తున్నా, ప్రోగ్రామ్ మేనేజర్.సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా ఎగ్జిక్యూటివ్.ఆసియా ఖండంలో అతి పెద్ద గిరిజనుల జాతర, కోరిన కోర్కెలు తీర్చే ఆదివాసుల ఇలావేల్పు, కోట్లాది మంది తరలివచ్చి తల్లులకు మొక్కులు చెల్లించి వనంలోనే వంట వార్పులు చేసి కుటుంబ సమేతంగా సంతోషంగా గడిపి జంపన్నవాగులో స్నానాలు చేసి జాతర ప్రాంగణం కలియతిరిగి ఇంటికి క్షేమంగా చేర్చే జాతర మేడారం సమ్మక్క సారక్క మహా జాతర. తెలంగాణ కుంభమేలాగా పెరు ప్రఖ్యాతలూ, గిరిజనుల సాంస్కృతిక, సాంప్రదాయాలను చాటి చెప్పే అద్భుత ఘట్టం. అయితే జన సముద్రంలా కనిపించే ఈజాతరలో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, అత్యవసర సేవలో అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు 40 బైక్ అంబులెన్స్ లను జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర సేవలు అందించడానికి ప్రవేశ పెట్టింది. భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలు,జంపన్నవాగు, గుడి ప్రధాన ద్వారం, చిలుకగుట్ట, కన్నెపెల్లి సారాల్లమ్మ ఆలయం.ఇంకా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసిన ప్రతి చోట ఒక బైక్ అంబులెన్స్ ని సిద్ధంగా ఉంచినట్లు సంబంధిత అధికారులు చెపుతున్నారు. శనివారం రోజన రాష్ట్ర మంత్రి సీతక్క, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్లతో కలిషి ఈఎంఆర్ఐ సంస్థ సీఈవో ప్రారంభించారు. ఇటు ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి అంకిత్ సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని బైక్ అంబులెన్స్ లో ఉండే వైద్య పరికరాలు, ఆక్సిజన్ ,రోడ్డు ప్రమాదాలు జరిగితే ఉపయోగించే పరికరాలను తనిఖీ చేసి అందుబాటులో ఉంచాలని అభ్యర్తించారు. అత్యవసర సేవలకు సర్వం సిద్ధం.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్జాతరలో 40 బైక్ అంబులెన్స్ లు అందుబాటులో ఉన్నాయని జాతర పరిసర ప్రాంతాలు భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాల్లో తక్షణమే స్పందించేలా సిబ్బందికి వాఖితాఖీలు అందించాని, ఇప్పటివరకు రోజుకి 3 నుండి 4 వేల మందికి ప్రథమ చికిత్సలు అందిస్తున్నామని, అత్యవసర సేవలు, ప్రమాద బాధితుల సంఖ్య పెరిగిన సేవాలందించడానికి సర్వం సిద్ధంగా ఉన్నామని అన్నారు. భక్తులకు గాయాలు, జ్వరం, షుగర్, విరేచనాలు, వాంతులు, కడుపునొప్పి, విషాపురుగు లకు మందులు, నీటిలో మునిగినవాళ్లకు అందించే వైద్య సేవలు, మరియు ప్రతి బైక్ లో పొరటబుల్ ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచామని జాతర నలుమూల ఎక్కడ అత్యవసర పరిస్థితి ఏర్పడిన తక్షణమే స్పందించి వైద్యసేవలు అందించడానికి మా సిబ్బంది సిద్ధంగా ఉన్నారని అన్నారు. రెపటినుండి అందుబాటులో ఉండనున్న మరో 14 అంబులెన్స్:తెలంగాణ కుంభమేళాకు అద్భుత ఘట్టానికి మరొక్కరోజే సమయం ఉన్నందున భక్తులు కోటి కి పైగా వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువగా ప్రయివేటు వాహనంలో వస్తారు కనుక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి కనుక మొత్తం 16 అంబులెన్స్ లు 108 వాహనాలను అందుబాటులో ఉంచుతున్నామని, మెరుగైన వైద్యంకోసం పెద్దాస్పత్రులకు తరలించడానికి సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతున్నామని జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ అన్నారు.అంబులెన్స్ టెక్నిషియన్లు.24 గంటలు పర్యవేక్షిస్తున్నా, ప్రోగ్రామ్ మేనేజర్.సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా ఎగ్జిక్యూటివ్.ఆసియా ఖండంలో అతి పెద్ద గిరిజనుల జాతర, కోరిన కోర్కెలు తీర్చే ఆదివాసుల ఇలావేల్పు, కోట్లాది మంది తరలివచ్చి తల్లులకు మొక్కులు చెల్లించి వనంలోనే వంట వార్పులు చేసి కుటుంబ సమేతంగా సంతోషంగా గడిపి జంపన్నవాగులో స్నానాలు చేసి జాతర ప్రాంగణం కలియతిరిగి ఇంటికి క్షేమంగా చేర్చే జాతర మేడారం సమ్మక్క సారక్క మహా జాతర. తెలంగాణ కుంభమేలాగా పెరు ప్రఖ్యాతలూ,

గిరిజనుల సాంస్కృతిక, సాంప్రదాయాలను చాటి చెప్పే అద్భుత ఘట్టం. అయితే జన సముద్రంలా కనిపించే ఈజాతరలో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, అత్యవసర సేవలో అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు 40 బైక్ అంబులెన్స్ లను జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర సేవలు అందించడానికి ప్రవేశ పెట్టింది. భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలు,జంపన్నవాగు, గుడి ప్రధాన ద్వారం, చిలుకగుట్ట, కన్నెపెల్లి సారాల్లమ్మ ఆలయం.ఇంకా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసిన ప్రతి చోట ఒక బైక్ అంబులెన్స్ ని సిద్ధంగా ఉంచినట్లు సంబంధిత అధికారులు చెపుతున్నారు. శనివారం రోజన రాష్ట్ర మంత్రి సీతక్క, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్లతో కలిషి ఈఎంఆర్ఐ సంస్థ సీఈవో ప్రారంభించారు. ఇటు ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి అంకిత్ సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని బైక్ అంబులెన్స్ లో ఉండే వైద్య పరికరాలు, ఆక్సిజన్ ,రోడ్డు ప్రమాదాలు జరిగితే ఉపయోగించే పరికరాలను తనిఖీ చేసి అందుబాటులో ఉంచాలని అభ్యర్తించారు.అత్యవసర సేవలకు సర్వం సిద్ధం.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్జాతరలో 40 బైక్ అంబులెన్స్ లు అందుబాటులో ఉన్నాయని జాతర పరిసర ప్రాంతాలు భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాల్లో తక్షణమే స్పందించేలా సిబ్బందికి వాఖితాఖీలు అందించాని, ఇప్పటివరకు రోజుకి 3 నుండి 4 వేల మందికి ప్రథమ చికిత్సలు అందిస్తున్నామని, అత్యవసర సేవలు, ప్రమాద బాధితుల సంఖ్య పెరిగిన సేవాలందించడానికి సర్వం సిద్ధంగా ఉన్నామని అన్నారు. భక్తులకు గాయాలు, జ్వరం, షుగర్, విరేచనాలు, వాంతులు, కడుపునొప్పి, విషాపురుగు లకు మందులు, నీటిలో మునిగినవాళ్లకు అందించే వైద్య సేవలు, మరియు ప్రతి బైక్ లో పొరటబుల్ ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచామని జాతర నలుమూల ఎక్కడ అత్యవసర పరిస్థితి ఏర్పడిన తక్షణమే స్పందించి వైద్యసేవలు అందించడానికి మా సిబ్బంది సిద్ధంగా ఉన్నారని అన్నారు. రెపటినుండి అందుబాటులో ఉండనున్న మరో 14 అంబులెన్స్:తెలంగాణ కుంభమేళాకు అద్భుత ఘట్టానికి మరొక్కరోజే సమయం ఉన్నందున భక్తులు కోటి కి పైగా వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువగా ప్రయివేటు వాహనంలో వస్తారు కనుక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి కనుక మొత్తం 16 అంబులెన్స్ లు 108 వాహనాలను అందుబాటులో ఉంచుతున్నామని, మెరుగైన వైద్యంకోసం పెద్దాస్పత్రులకు తరలించడానికి సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతున్నామని జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ అన్నారు.

## మిర్యాలగూడలో ఇష్టరాజ్యాంగా
## కోదాడ జడ్చర్ల నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు
### చైర్మన్ భార్గవ్ ఫిర్యాదు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న నేషనల్ హై వే విస్తరణ పనులను క్రమపద్ధతిలో కాకుండ ఇష్టారీతిలో రోడ్డు వెడల్పు చేయకుండ మురుగుకాల్వలు నిర్మిస్తున్నారని నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ తిరునగారు భార్గవ్ సోషల్ మీడియాలో సోమవారం పేర్కొన్నారు . ఈ రోడ్డు విస్తరణ పనులు ఈదులగూడెం నుండి హనుమాన్ పేట, వరకు పట్టణంలో విస్తరణ పనులను మురుగు కాల్వలు తవ్వే సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని, రక్షిత మంచి నీటి పధకం పైపులు పగులుతున్నాయని నీటి సరఫరాకు ఆటంకం కలుగుతున్నదన్నారు.వాటర్ పైప్ లైన్ మీద కరెంట్ స్తంభాలు పెడుతున్నారన్నారు. ఎంత వెడల్పు చేస్తున్నారనే విషయం తెలియడం లేదన్నారు.ఒక చోట ఒక విధంగా మరో చోట ఒక విధంగా రోడ్డు వెడల్పు చేయటం ఒక విధంగా చేస్తున్నారని, కొన్ని ప్రాంతాలలో పనులు వారంలోని పూర్తిచేసిన వారు కొన్ని ప్రాంతాలలో నెలలో కొద్దిగా గుంతలు తీసి ఇప్పటికీ పూర్తి చేయలేదని, కావున జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్వయంగా పర్యవేక్షించి తోర్దన పనులను పూర్తి చేయించాలని అన్నారు.



## వంశీకృష్ణ ఆలోచనతోనే క్రికెట్ పోటీలు
### వచ్చే ఏడాది కాకా వెంకటస్వామి స్మారక రాష్ట్ర స్థాయి పోటీలు
### రాష్ట్రస్థాయిలో క్రికెట్ ను అభివృద్ధి చేస్తా
### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి, ఫిబ్రవరి 19 : వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ యువనేత, తన తనయుడు గడ్డం వంశీకృష్ణ ఆలోచనతోనే తెలంగాణ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మాజీ కేంద్రమంత్రి, స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారక మంచిర్యాల నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో సోమవారం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి జీవితం సామాన్యుడిగా ప్రారంభించి, 70 వేల మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించారని తెలిపారు. సింగరేణి సంస్థ నష్టాలలో ఉన్నప్పుడు 400 కోట్లను ఇప్పించి, సింగరేణిని కాపాడి, లక్ష మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించారని గుర్తు చేశారు. రూరల్ డెవలప్మెంట్ కోసం 1998లో జౌళి శాఖ మంత్రిగా కొనసాగిన కాలంలో 5వేల బడ్జెట్ నుంచి 25 వేల బడ్జెట్ పెంచేందుకు కృషి చేశారని, ప్రస్తుతం అది లక్ష కోట్లకు చేరుకుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే కార్మికులకు పెన్షన్ ఇప్పించిన ఘనత కాక వెంకట స్వామికి దక్కుతుందన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) అధ్యక్షునిగా తాను ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికై క్రీడాకారులను ప్రోత్సహించానని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ కు మాత్రమే పరిమితం కాకుండా క్రికెట్ క్రీడలు తెలంగాణ స్థాయిలో వచ్చే ఏడాది నుంచి కాకా వెంకటస్వామి స్మారక రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## సాగర్ ఎడమ కాలువ కింద
## ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలి
### రైతు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బంటు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:-( వార్త మిర్రర్ )మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బోరు బావుల కింద ఎండిపోయిన పొలాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పరిశీలించి మాట్లాడుతూ యాసంగి బోర్ల లో బావులలో డిసెంబర్ జనవరిలో సాగునీరు ఆశాజనకంగా ఉండటంలో రైతులు వరి నాట్లు పెట్టినారు రైతులు వర్షం ఏమైనా పడదా పావులలో బోర్లలో నీళ్లు రావా అని ఆకాశం వైపు చూస్తా ఉన్నారు ఇవాళ భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో తగ్గటం వలన బావులలో నీరు చుక్క లేదు బోర్లలో అడుగంటకపోయి బోరు పోసే పరిస్థితి లేదు ఇవాళ రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు ఇప్పుడు మేము చూస్తున్న పొలం పొట్ట దశలో వెండి పోయినది రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచినచేసి ఒక 10 రోజులపాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తడకమళ్ళ లాకు లా వరకు అన్ని కాలువలకు నీరు వదిలి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ప్రజా ప్రతినిధుల మీద ఉందన్నారు సాగునీరు వదలని పక్షంలో ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలు తిరిగి నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలన చేసి రైతులు పెట్టిన పెట్టుబడి ఇవ్వాలని వారన్నారు. కొన్ని ప్రాంతాలలో కౌలు రైతులు కౌలు చేసి పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టి ఎండిపోయే పరిస్థితి ఉన్నదని ఆ రైతులు ఏం చేయాలో తెలియడం లేదన్నారు ప్రభుత్వ అధికారులు కౌలు కు పొలాలు చేసి నష్టపోయిన రైతులను గుర్తించి వారికి కూడా నష్ట పరిహార ఇవ్వాలని వారన్నారు లేనిపక్షంలో రైతులను సమీకరణ చేసి రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నష్టపోయిన రైతులు, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, అప్పన బోయిన పురుషోత్తం ఆకిటి రామస్వామి గువ్వల అంజయ్య గువ్వల మట్టయ్య దుండిగాల వెంకటయ్య డి వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో లక్ష్యాన్ని
## సాధించాలి సింగరేణి సిఎండి బలరాం నాయక్

మందమర్రి, ఫిబ్రవరి 19: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో పనిచేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ సూచించారు. సోమవారం ఏరియా పర్యటనలో భాగంగా ఆయన ఏరియాలోని కేకే ఓసిపి ని, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎన్వికె శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓసిపి వ్యూ పాయింట్ నుండి ఓసిపి లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓసిపి అధికారులు సిఎండి బలరాం ను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్,సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఓసిపి మేనేజర్ ఎం వీరయ్య, ఓసిపి అధికారులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## పెగ్గెర్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరము

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 19జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కథలాపూర్ మండలంలోని పెగ్గెర్ల గ్రామంలో సోమవారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా లోక బాపు రెడ్డి మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిసర గ్రామ ప్రజలకు లైన్స్ క్లబ్ వారి సేవలు ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పెగ్గెర్ల గ్రామంలో ఉచిత వైద్య కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని పేద ప్రజలకు సేవ అందిస్తున్న కథలాపూర్ మండల లైన్స్ క్లబ్ సభ్యులను అభినందించడం జరిగింది.ఈ వైద్య శిబిరం ద్వారా కంటిచూపులో లోపాలు ఉన్నవారిని డాక్టర్లచె పరీక్ష చేయించి వారిలో మోతె బిందు (కంటిలో శుక్లాలు) ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి వారికీ రేకుర్తి లో ఉచిత ఆపరేషన్ కోసం ఉచిత బస్సులో తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి మరుసటి రోజున వారిని ఇంటిలో ఉండే విధంగా అందిస్తున్న సదవకాశాన్ని కథలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వినియోగించుకోగలరని లోక బాపు రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జావిడి ప్రతాప్ రెడ్డి,ఉప సర్పంచ్ జావిడి జలపతి రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు రిక్కల సంజీవరెడ్డి,లయన్స్ పిడుగు సంజీవ్ రెడ్డి,పి వి లయన్స్ ఎల్లలా ప్రతాప్ రెడ్డి,తాజా మాజీ అధ్యక్షులు తాళ్ల పెల్లి సతీష్ గౌడ్,మాజీ అధ్యక్షులు మామిడి పెల్లి శ్రీనివాస్, లోక శేషిందర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కొమ్ముల కిషన్ రెడ్డి,స్థానిక ఆర్ యం పి డాక్టర్స్ ప్రవీణ్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని సద్వినియోగం చేసుకోండి

మందమర్రి, ఫిబ్రవరి 19 : వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి, పరిసర ప్రాంతాల లోని విద్యార్థులు, యువకులు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ లు కోరారు. ఏరియాలోని సింటమ్స్ లో సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రపంచస్థాయి క్వాలిటీని కలిగి ఉందని తెలిపారు. సింగరేణిలో మొట్టమొదటిసారిగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏరియాలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం మొట్టమొదటిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా ఎన్వికె శ్రీనివాస్, ఏఐటియుసి యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, సిఎంఓఏఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు, రాష్ట్ర ఆర్డిఎస్డిఈ జాయింట్ డైరెక్టర్ విద్యానంద్,యూనియన్ నాయకులు,సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



## ఉపాద్యాయుడు ప్రజావాణిలో ప్రధానోపాధ్యాయుడుపైన ఫిర్యాదు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 19 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘీక శాస్త్రం ఉపాద్యాయుడు గోపాల్ ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి పైనసోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజల సమస్యలు పరిష్కరించటానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదు చేసారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ సమావేశంలో తీర్మానాలు లేకుండా 2019 నుంచి 2023 వరకు పాఠశాల నిధులను దుర్వినియోగం చేసాడని, తనకు నచ్చిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు లేకున్నను సెలవులు మంజూరు చేస్తున్నారు అని ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బాస్కర్ రావుకు పిర్యాదు చేసారు. వారు పాఠశాలకు సెలవు పెట్టరా అనగా లేదని సమాదానం ఇవ్వడంతో వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఉపాద్యాయుడికీ షోకాజ్ నోటీసు ఇస్తు చర్యలు తీసుకోమని విద్యాశాఖాధికారిని అదేశించారు.



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవ్లేష్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 19చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంనికీ చెందిన మహమూద్ ముజాహిద్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్ పాల్గొనడం జరిగింది. పుట్టినరోజు వేడుకలు చేసుకుంటున్నా మహమూద్ ముజాహిద్ ఇద్దరికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్, జెట్టి శివ, గంగాదేవి గణేష్, నవీన్, సంజీ,వ ఉదరి రాకేష్, మహమూద్, అషు,కానుగ మధు, బొట్టు సాయి, అథువర్ధన్, జూను, నాన్ని, వరుణ్, కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది..



# ధనుష్ 50వ చిత్రం రాయన్

స్వీయ దర్శకత్వంలో తమిళ అగ్ర హీరో ధనుష్ నటిస్తున్న తాజా చిత్రానికి 'రాయన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ధనుష్ కెరీర్‌లో 50వ చిత్రమిది కావడం విశేషం. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్నది. గత జూలైలో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. సోమవారం విడుదల చేసిన పోస్టర్‌లో ధనుష్ మాస్ అవతారంలో కనిపిస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్‌కిషన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'పా పాండీ' చిత్రం తర్వాత ధనుష్ దర్శకత్వంలో వస్తున్న చిత్రమిదే కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తన 50వ చిత్రం కో సం ధనుష్ పూర్తి వైవిధ్యమైన కథాంశాన్ని ఎంచుకున్నారని, ఆయన పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు.



# భలే ఛాన్సులే..

ఎన్టీఆర్ 'దేవర' చిత్రం ద్వారా జాన్వీకపూర్ తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. తన తల్లి, దివంగత అందాల తార శ్రీదేవి మాదిరిగానే తనకు తెలుగు ఇండస్ట్రీ అంటే ప్రత్యేకమైన అభిమానమని, దక్షిణాదిలో తన తొలి ప్రాధాన్యత తెలుగు భాషకేనని పలు సందర్భాల్లో చెప్పింది జాన్వీకపూర్. తాజాగా ఈ భామ తెలుగులో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. గ్రామీణ నేపథ్య స్పోర్ట్స్ డ్రామా కథాంశమిది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన నటీనటుల ఎంపిక జరుగుతున్నది. ఈ చిత్రంలో కథానాయికగా జాన్వీకపూర్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి బోనీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో జాన్వీకపూర్ రామ్‌చరణ్ షూటింగ్‌లో జాయిన్ అవుతుందని, తెలుగులో తన కుమార్తెకు మరో మంచి అవకాశమిదని బోనీకపూర్ ఆనందం వ్యక్తం చేశారు.



# రామ్‌నందన్‌గా రామ్‌చరణ్?

వంద సినిమాల్లో వంద పాత్రలు పోషించినా.. గుర్తుండిపోయే పాత్రలు మాత్రం అయిదారులోపే ఉంటాయి. చిన్న హీరోల విషయంలోనే కాదు, పెద్ద పెద్ద సూపర్‌స్టార్ల విషయంలోనూ ఇదే పరిస్థితి. అయితే, అరుదుగా దొరికే పాత్రల్ని అద్భుతంగా పోషించడంలోనే ఉంటుంది అసలైన ప్రతిభ. అవి సదరు నటుడ్ని చిరస్థాయిగా జనహృదయాల్లో నిలిచేలా చేస్తాయి.ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్'లో రామ్‌చరణ్ చేస్తున్న పాత్ర కూడా దాదాపు అలాంటిదే. ఇందులో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. రెండూ పొంతన లేని పాత్రలు. అందులో ఒక పాత్ర నేటి యువతరానికి ప్రతీకగా నిలిచేదైతే.. మరో పాత్ర 70, 80ల్లో పాత్ర. రెండు పాత్రల ఆహార్యాలు కూడా పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇందులో రామ్‌చరణ్ పోషిస్తున్న పాత్ర పేరు 'రామ్ నందన్' అని తెలుస్తున్నది. విభిన్న కోణాల్లో భావోద్వేగపూరితంగా ఈ పాత్ర సాగుతుందని తెలుస్తున్నది. అలాగే పతాక సన్నివేశం అభిమానులకు కనులపండుగగా ఉంటుందని సమాచారం. 'ఒకేఒక్కడు' స్థాయి కథ, కథనాలతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. రాజకీయ నేపథ్యంలో సాగే ఈ ఎమోషనల్ మూవీలో పీరియాడికల్ నేపథ్యంలోపాటు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం, ప్రతీకారం, సామాజిక సమస్యలు.. అన్నీ మిళితమై ఉంటాయని వినికిడి. కైరా అద్వాణీ, అంజలి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో సునీల్, శ్రీకాంత్, ఎస్.ఎ.సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.జె.తమన్, మాటలు: సాయిమాధవ్ బుర్రా.

# కాలం సూపుల గాలంరా..

'షరతులు వర్తిస్తాయి' చిత్ర యూనిట్ ప్రమోషన్‌ని వేగవంతం చేసింది. ఆ చిత్రంలో 'కాలం సూపుల గాలంరా..' అంటూ సాగే గీతాన్ని చిత్రయూనిట్ సోమవారం విడుదల చేశారు. దిగ్గజ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి చేతులమీదుగా ఈ పాటను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ కూడా పాల్గొన్నారు. గోరేటి వెంకన్న సాహిత్యాన్ని అందించగా అరుణ్ చిలువేరు స్వరపరిచిన ఈ గీతాన్ని రామ్ మిర్యాల ఆలపించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌సభ్యులకు కీరవాణి, మామిడి హరికృష్ణ శుభాకాంక్షలు అందించారు. చైతన్యరావు, భూమిశెట్టి జంటగా రూపొందిన ఈ చిత్రానికి కుమారస్వామి దర్శకుడు. నాగార్జున సామల, శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మాతలు. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.





# అందులో కొత్త పూజని చూస్తారు

గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆ రోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని అంటున్నారు మంగళూరు భామ పూజా హెగ్డే. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్రొఫైల్ కేస్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.

# వెండితెరపై ఛత్రపతి శివాజీ వీరగాథ



మంచి నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న రితీష్ దేశ్‌ముఖ్.. 'వేద్' సినిమాతో దర్శకుడిగా కూడా అలరించాడు. 15కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మరాఠీ సినిమా, దాదాపు 75కోట్లు వసూలు చేసి ఘన విజయాన్ని అందుకుంది. అదే ఊపులో దర్శకుడిగా భారీ ప్రాజెక్ట్‌కి శ్రీకారం చుట్టాడు రితీష్. మహారాష్ట్ర పోరాటయోధుడు ఛత్రపతి శివాజీ జీవితం ఆధారంగా ఆయన ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్నాడు. దీనికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా మొదలైంది. జీయో స్టూడియోస్, ముంబయి ఫిల్మ్ కంపెనీ కలిసి మరాఠా, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సందర్భంగా రితీష్ ఈ సినిమా గురించి మాట్లాడారు. 'శివాజీ అంటే వ్యక్తి కాదు. భారతీయ సంస్కృతి. జన హృదయాల్లో స్వరాజ్యజ్యోతిని వెలిగించిన పోరాటయోధుడు. ఆయన శౌర్యపరాక్రమాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి జనరేషన్‌కి ఉంది. శివాజీ తిరుగుబాటుదారుడు కాదు. ఆదర్శవాది. ఛత్రపతిగా ఎదిగిన మహోన్నత శక్తి. ఆ మహనీయుడి చరిత్రతో వెండితెరను పునీతం చేయాలని నిర్ణయించుకున్నాం' అని తెలిపారు రితీష్ దేశ్‌ముఖ్. ఇది ఊహించి రాసే చరిత్ర కాదని, పూర్తి వివరాలు తెలుసుకొని బాధ్యతాయుతంగా తెరకెక్కించాలనుకుంటున్నామని జెనీలియా చెప్పారు. ఇందులో శివాజీగా రితీషే నటిస్తాడా? లేక వేరొకరు నటిస్తారా? అనేది తెలియాల్సివుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038